www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

శనివారం 25 అక్టోబర్ 2025

సంగారెడ్డి సంచిక : 58 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## రోజుకు 7 కిలోల బంగారం కొనుగోలు

అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు భగ్గుమంటు న్నప్పటికీ.. సెంట్రల్ బ్యాంక్‌లు మాత్రం కొనుగోళ్లను ఆపడం లేదు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) 200 కిలోల బంగారాన్ని కొనుగోలు చేసింది. రోజుకు సగటున 7 కిలోల బంగారాన్ని సొంతం చేసుకున్నట్లయ్యింది. ఈ ఏడాది బంగారం ధర 60 శాతం పైగా పెరిగినప్పటికీ.. ఇంత భారీ కొనుగోళుచేయడం గమనార్హం. దీంతో ఆర్‌బిఐ మొత్తం బంగారు నిల్వలు 880 టన్నుల స్థాయిని దాటింది. వీటి మొత్తం విలువ 95 బిలియన్ (దాదాపు రూ. 8.34 లక్షల కోట్లు) డాలర్లుగా ఉంది. సెప్టెంబర్‌తో ముగిసిన ఆరు నెలల కాలంలో రిజర్వ్ బ్యాంక్ ఏకంగా 600 కిలోల బంగారాన్ని కొనుగోలు చేసింది.



## భారత్ తరహాలో ఆఫ్ఘనిస్తాన్ చర్యలు

- కాబుల్ నదిపై డ్యామ్‌ల నిర్మాణం
- పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకున్న విషయం తెలిసిందే.
- ప్రస్తుతం పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తల పరిస్థితులు
- కునార్ నదిపై వీలైనంత త్వరగా డ్యామ్‌ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారు



# చరిత్రలో ఇదే తొలిసారి

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు**

**మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 81 మంది అభ్యర్థులకు మాత్రమే అర్హత**

**నామినేషన్లను ఉపసంహరించుకున్న 23 మంది**

**నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్**

సామాన్యుడి అస్త్రం హైదరాబాద్

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా అధికారికంగా ఖరారైంది. వచ్చే నెల నవంబర్ 11న పోలింగ్ జరిగే ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు పోటీపడుతున్నట్టు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 81 మంది అభ్యర్థులు పోటీకి అర్హత పొందారు. వారిలో శుక్రవారం వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు మొత్తం 23 మంది నామినేషన్లను విత్? డ్రా చేసుకోగా 58 మంది పోటీలో ఉన్నట్లు ఆర్వో వెల్లడించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇంత మంది పోటీ చేయడం ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014 ఎన్నికల్లో 21 మంది, 2018 ఎన్నికల్లో 18 మంది పోటీపడగా 2023లో జరిగిన ఎన్నికల్లో కూడా 19 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. వారిలో బీఆర్?ఎస్? అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. అయితే, ఆయన అకాల మరణంతో ఉప ఎన్నిక రావడంతో ఈసారి పోటీలో ప్రధాన పార్టీలతోపాటు పెద్ద సంఖ్యలో స్వతంత్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు సైతం బరిలోకి దిగారు. పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలవ్వడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. నామినేషన్ల పరిశీలనతోపాటు విత్?డ్రా వరకు క్షణక్షణం ఉత్కంఠను రేకెత్తిస్తున్న ఈ ఉపఎన్నికలో చివరకు 58 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. భారీగా నామినేషన్లు ఎందుకంటే ? : పలువురు అభ్యర్థులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను తమ ఉద్యమానికి వేదికగా మార్చుకునేందుకు, - మిగతా3లో




## నీతీశ్ కుమార్ నాయకత్వంలో అన్ని రికార్డులను బ్రేక్ చేస్తుంది

- యువతకు సాధికారత కల్పించడమే మా కూటమి ప్రాధాన్యం
- ఫెస్టివల్ సీజన్‌లో ఆఫర్ లెటర్స్ అందుకోవడం వేడుకలను రెట్టింపు చేస్తుంది
- ఈ రోజు 51 వేల మంది యువత ఆ ఆనందాన్ని పొందుతున్నారు
- ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన మోదీ

## ఉగ్ర నిరోధక చట్టాలను దుర్వినియోగం చేస్తున్న పాక్

- మానవహక్కుల సంస్థ 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' ఆందోళన
- 1997 ఉగ్రవాద నిరోధక చట్టం కింద బలోచ్‌కు చెందిన 32 మందిని పాక్ తన వాచ్‌లిస్ట్‌లో చేర్చడాన్ని తప్పుబట్టింది.
- ప్రత్యేక దేశం కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న బలోచ్ ప్రజలను పాక్ ఉగ్రవాదులుగా చిత్రీకరిస్తోంది

# కేసులు పెట్టి లోపలేస్తాం

- ట్రావెల్స్ యజమానులకు మంత్రి పొన్నం వార్నింగ్..
- కర్నూలు ఘటనపై సమగ్ర విచారణ జరపాలి
- బస్సుల్లో భద్రతా చర్యలపై నిర్ణయాలు తీసుకుంటాం
- రవాణా శాఖ తనిఖీలు చేస్తే వేధింపులని ట్రావెల్స్ యజమానులు ఆరోపిస్తున్నారు

సామాన్యుడి అస్త్రం హైదరాబాద్

కర్నూల్ జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో ట్రావెల్స్ యజమానులకు మం త్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరికలు జారీ చేశారు. ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్ విషయంలో నిర్లక్ష్యం వహిం చొద్దని తెలిపారు. బస్సు యజమానుల నిర్లక్ష్యం వల్ల ఏదైనా జరిగితే.. హత్య నేరం కింద కేసులు పెట్టి లోపలేస్తామని మంత్రి పొన్నం హెచ్చరించారు. స్పీడ్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, ప్రయాణికుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని సూచించారు. రవాణా శాఖ తనిఖీలు చేస్తే - మిగతా3లో



## ఏపీలో ఘోర బస్సు ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి


కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ డిమాండ్

కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది మృతి

ఘటనపై ఉన్నతస్థాయి విచారణకు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే డిమాండ్

ఇది నిర్లక్ష్యం లేదా కుట్ర అయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేసిన శివకుమార్

గతవారం ఇలాంటి ఘటనే జరిగినా చర్యలు తీసుకోలేదని ఆరోపణ



# నిద్రలోనే సజీవ దహనం

- కర్నూలు బస్సు ప్రమాదం..
- మృతదేహాలకు ప్రమాదస్థలి వద్దే డీఎన్ఏ, పోస్టుమారం టెస్టులు
- కర్నూలు సమీపంలో ప్రైవేట్ బస్సులో ఘోర అగ్నిప్రమాదం
- ప్రమాదంలో సుమారు 20 మంది ప్రయాణికులు సజీవ దహనం
- గుర్తుపట్టలేని స్థితిలో మృతదేహాలు, ఘటనా స్థలంలోనే పోస్టుమార్టం
- డీఎన్ఏ పరీక్షల రిపోర్టుల ఆధారంగా మృతదేహాల అప్పగింత
- నలుగురు క్షతగాత్రులకు ఆసుపత్రిలో చికిత్స
- మృతులకు కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం.. ఒక్కొక్కరికి..



సామాన్యుడి అస్త్రం హైదరాబాద్/కర్నూలు

కర్నూలు సమీపంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో జరిగిన ఘోర అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ దుర్ఘటనలో సుమారు 20 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతుండగా, మృతదేహాలను వెలికితీశారు. అయితే, మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో వాటిని గుర్తించడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో, ఘటనా స్థలంలోనే వైద్య బృందాలు పోస్టుమార్టంతో పాటు డీఎన్ఏ పరీక్షల కోసం నమూనాలను సేకరిస్తున్నాయి. డీఎన్ఏ రిపోర్టులు వచ్చిన - మిగతా3లో



## స్వేచ్ఛా హక్కులపై భారత్‌కు ఐక్యరాజ్య సమితి సూచన

- తీవ్రంగా స్పందించిన జైశంకర్
- మైనార్టీల రక్షణకు, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులు కాపాడాలన్న ఐరాస
- ఐరాస నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించలేవన్న జైశంకర్
- ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని వ్యాఖ్య

# విద్య రాని వ్యక్తి విద్యా శాఖ మంత్రి

- సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు
- కలెక్షన్ల మంత్రిగా, వసూళ్ల మంత్రిగా మాత్రం పాస్ అయిపోయిండు
- జీవో 29, జీవో 55పై నేను ఆనాడు అసెంబ్లీలో గట్టిగా మాట్లాడాను
- భట్టి గారు దళిత మంత్రిగా ఉన్నారు మీరైనా పట్టించుకోండి అంటే పట్టించుకోలేదు.
- మా ప్రభుత్వం టీఎస్ ఐపాస్ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించింది

సామాన్యుడి అస్త్రం హైదరాబాద్

విద్యా శాఖ మంత్రిగా, మున్సిపల్ మంత్రిగా, హోం మంత్రిగా, ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. కలెక్షన్ల మంత్రిగా, వసూళ్ల మంత్రిగా మాత్రం పాస్ అయిపోయిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. జీవో 29, జీవో 55పై నేను ఆనాడు అసెంబ్లీలో గట్టిగా మాట్లాడాను. - మిగతా3లో



# భారత్ తరహాలో ఆఫ్ఘనిస్తాన్ చర్యలు

**న్యూఢిల్లీ:** పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఆ అడుగుజాడల్లోనే ఆఫ్ఘనిస్తాన్ నడుస్తోంది. ప్రస్తుతం పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తల పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోకి ప్రవేశించి కునార్/కాబుల్ నది నీటి ప్రవాహాన్ని అడ్డుకునేందుకు ఆఫ్ఘనిస్థాన్ ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. కునార్ నదిపై వీలైనంత త్వరగా డ్యామ్‌ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారు. సుప్రీం నేత మౌలావి హిబాతుల్లా అకుండజాద ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. జలశాఖ మంత్రి ముల్లా అబ్దుల్ లతిఫ్ మన్సూర్ ఎక్స్‌లో రియాక్టు అయ్యారు. స్వంత జాలలను నియంత్రించుకునే హక్కు ఆఫ్ఘన్లకు ఉందన్నారు. స్వదేశీ కంపెనీలే ఆ నది సమీపంలో నిర్మాణాలు చేపడుతాయన్నారు. పాక్, ఆఫ్ఘన్ మధ్య ఉన్న డురాండ్ సరిహద్దుల్లో ప్రతి రోజు హింస చోటుచేసుంటకున్నది. ఆ బోర్డర్ సుమారు 2600 కిలోమీటర్ల దూరం ఉంటుంది. తెహ్రీక్ ఏ తాలిబన్ పాకిస్థాన్ ఉగ్ర సంస్థకు ఆఫ్ఘన్ మద్దతు ఇస్తున్నట్లు పాకిస్థాన్ ఆరోపించింది. అయితే ఘర్షణల నేపథ్యంలో తాలిబన్ కీలక నిర్ణయం తీసుకున్నది. పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఎలాగైతే సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేశారు. ఆ తరహాలోనే ఆఫ్ఘనిస్థాన్ ముందుకు వెళ్లాలని డిసైడ్ అయ్యింది. పాకిస్థాన్‌లోని ఖైబర్ ఫక్తున్కా ప్రావిన్సులో ఉన్న చిత్రాల్ జిల్లాలోని హిందూ కుష్ పర్వత శ్రేణుల నుంచి



కునార్ నది ప్రవహిస్తుంది. ఆ నది తొలుత దక్షిణ దిక్కుకు ప్రయాణిస్తుంది. కునార్, నాన్‌ఘర్ ప్రావిన్సు మీదుగా ప్రవహిస్తూ కాబూల్ నదిలో కలుస్తుంది. ఆ రెండు నదులకు తోడుగా పీచ్ నది కలుస్తుంది. ఇక ఆ మూడు నదులు కలిసి పాకిస్థాన్‌లో తూర్పు దిశగా ప్రవహిస్తాయి. పంజాబ్ ప్రావిన్సులోని అట్టాక్ సిటీలో సిందూ నదిలో అది కలుస్తుంది. ఖైబర్ ఫక్తున్కా ప్రాంతంలో కాబుల్ నది కీలకమైంది. వ్యవసాయం, తాగు నీరు, విద్యుత్తు శక్తి జనరేషన్‌కు ఆ నీటినే వాడుతుంటారు. అయితే పాక్‌లోకి ప్రవేశించే ప్రాంతంలో ఆ నదిపై డ్యామ్‌లు నిర్మించాలని తాలిబన్ సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది

# నీతీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్డీయే కూటమి అన్ని రికార్డులను బ్రేక్ చేస్తుంది

**సమస్తిపూర్:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలను అటు ఎన్డీయే.. ఇటు ఇండియా బ్లాక్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఈ క్రమంలో ప్రధాని మోదీ శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు సమస్తీపుర్ జిల్లాలోని కర్పూరీ గ్రామం అందుకు వేదికైంది. బిహార్ మాజీ సీఎం, దివంగత నేత కర్పూరీ ఠాకూర్ కు నివాళులు అర్పించారు. ఆయన కుటుంబసభ్యులను కలిశారు. ఈ సందర్భంగా రోజ్‌గార్‌మేళాను ఉద్దేశించి ప్రసంగించారు. "యువతకు సాధికారత కల్పించడమే మా కూటమి ప్రాధాన్యం. ఫెస్టివల్ సీజన్‌లో ఆఫర్ లెటర్స్ అందుకోవడం వేడుకలను రెట్టింపు చేస్తుంది. ఈ రోజు 51 వేల మంది యువత ఆ ఆనందాన్ని పొందుతున్నారు. అది నాకు ఆనందాన్నిస్తోంది. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారికి కృతజ్ఞతలు" అని మోదీ అన్నారు. "తమ నాయకుడు తేజస్వీ యాదవ్ అని మరి మీ నేత ఎవరు" అంటూ ఇండియా బ్లాక్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "నీతీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్డీయే కూటమి అన్ని రికార్డులను బ్రేక్ చేస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తుంది" అని వెల్లడించారు. అధికార కూటమి సీఎం అభ్యర్థి నీతీశ్ అని మోదీ చెప్పడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.



బిహార్ రాజకీయాల్లో కులం కీలక పాత్ర పోషిస్తుంది. ఎన్నికల ఫలితాలు నిర్ణయించడంలోనూ కుల సమీకరణాలదే ముఖ్య భూమిక. ఈ పరిస్థితిని మార్చేందుకు కొన్ని దశాబ్దాల క్రితమే పోరాడిన నేత కర్పూరీ ఠాకూర్. తన ఊరు పితౌంఝియాలో కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన పోరాడారు. అట్టడుగున ఉన్నవారిని రాజకీయంగా చైతన్య పరిచారు. ముఖ్యమంత్రి స్థాయికి చేరినా పూరి గుడిసెలోనే ఉండేవారు. బిహార్‌కు రెండు పర్యాయాలు (డిసెంబరు 1970 నుంచి జూన్ 1971 వరకు, డిసెంబరు 1977 నుంచి ఏప్రిల్ 1979 వరకు) సీఎంగా సేవలందించి తన పాలనా దక్షతతో జన నాయక్‌గా చెరగని ముద్ర వేసుకున్నారు. గతేడాది ఆయన శత జయంతి వేళ కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారత రత్నతో గౌరవించింది. మొదటిసారి నితీశ్ కుమార్‌ను ఎన్డీయే ప్రచార ముఖంగా ప్రస్తావించారు. అయితే, ఎన్నికల తర్వాత ఆయన మళ్లీ ముఖ్యమంత్రిగా కొనసాగుతారా? అనే విషయం స్పష్టంగా చెప్పలేదు. ఎక్కడా కూడా సీఎం అభ్యర్థి అనే మాట ప్రస్తావించకుండానే.. ఈసారి కూడా సీఎం నితీష్ కుమార్ నేతృత్వంలోనే ఎన్నికలకు వెళ్లబోతున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరో చెప్పాలం టూ తేజస్వి సవాల్‌పై ప్రధాని మోదీ స్పందించినట్లయింది. కాగా, బీజేపీ.. తమ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించడంలో వెను కడుగు వేస్తోందంటూ మహాఘట్‌బంధన్ విమర్శించింది. సీఎం నితీశ్ కుమార్ పార్టీ జేడీ(యూ)ని ఖతం చేయడానికి బీజే పీ కుట్రలు సాగిస్తోందంటూ తేజస్వీ యాదవ్ నిప్పులు చెరి గిన సంగతి తెలిసిందే. గత ఎన్నికల్లో నితీశ్‌ను సీఎం అభ్యర్థి గా ప్రకటించిన బీజేపీ ఈసారి ఎందుకు ప్రకటించడం లేదు? దీని వెనుక అసలు కారణం ఏమిటి?" అంటూ తేజస్వీ ధ్వజమెత్తారు.

# ఏపీలో ఘోర బస్సు ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి

కర్నూలు సమీపంలో జరిగిన ఘోర బస్సు అగ్నిప్రమాదంపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. 19 మంది ప్రయాణికులు సజీవదహనమైన ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. దీని వెనుక కుట్ర లేదా నిర్లక్ష్యం ఉండొచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బెంగళూరులోని విధానసౌధలో విలేకరులతో మాట్లాడిన డీకే శివకుమార్, ఈ ఘటనపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "గతవారం కూడా బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళుతున్న ఓ ప్రైవేట్ బస్సు ఆంధ్రప్రదేశ్ పరిధిలోనే దగ్ధమైంది. నేను ఇటీవల రాయచూర్‌కు వెళ్లినప్పుడు, అక్కడి ప్రజలు నాకు ఆ వీడియో చూపించారు. ఆ బస్సులో మంటలు రాగానే మా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఒకరు డ్రైవర్‌ను పట్టుకుని గట్టిగా అరిచి హెచ్చరించడంతో ప్రయాణికులందరూ వెంటనే కిందికి దిగిపోయారు. ఆ బస్సులో సుమారు 20 మంది వైద్య విద్యార్థులు ఉన్నారు. అదృష్టవశాత్తు, స్వల్ప గాయాలతో అందరూ సురక్షితంగా బయటపడ్డారు. వారి ల్యాప్‌టాప్‌లు మాత్రం కాలిపోయాయి" అని ఆయన గుర్తుచేశారు. అంత పెద్ద ఘటన జరిగినా అధికారులు ఎలాంటి ముందుజాగ్రత్త చర్యలు తీసుకోలేదని, పోలీసులు కూడా పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. తాజా ప్రమాదానికి గురైన బస్సు ఆపరేటర్ బెంగళూరుకు చెందిన వ్యక్తి కావడంతో, ఈ విషయంపై దృష్టి పెట్టాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి, హోం మంత్రి జి.పరమేశ్వరను ఆదేశించినట్లు శివకుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తాజా దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని



ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో, ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన బెంగళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వేణు ఆ భయానక క్షణాలను గుర్తుచేసుకున్నారు. "నేను, మరికొంతమంది ప్రయాణికులు ఎమర్జెన్సీ డోర్ అద్దాన్ని పగలగొట్టి బయటకు దూకేశాం. కానీ, మా కళ్లెదుటే ఎంతోమంది మంటల్లో చిక్కుకుని చనిపోతుంటే ఏమీ చేయలేక నిస్సహాయంగా చూస్తూ ఉండిపోయాం" అని ఆవేదన వ్యక్తం చేశారు. సోదరిని చూసి తిరిగి బెంగళూరు వస్తుండగా %యా%-13 సీటులో ప్రయాణిస్తున్నానని వేణు తెలిపారు. "తెల్లవారుజామున 3 గంటలకు బస్సు ఆగింది. మళ్లీ కదలడం మొదలైన కాసేపటికే ఒక్కసారిగా మంటలు చుట్టుముట్టాయి. ఊపిరి ఆడలేదు. ఓ ప్రయాణికుడు తన చేతితో అద్దాన్ని పగలగొట్టాడు. అతనికి గాయమైనా, సుమారు 15 మంది బయటకు రావడానికి సాయం చేశాడు. బస్సు మొదట ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి, ఆ తర్వాత మంటల్లో చిక్కుకుంది. ఐదు మీటర్ల దూరంలో నిలబడి తోటి ప్రయాణికులు కాలిపోవడాన్ని చూడాల్సి వచ్చింది. గంట తర్వాత మరో బస్సులో బెంగళూరు చేరుకున్నాను" అని వేణు వివరించారు.

## ఉగ్ర నిరోధక చట్టాలను దుర్వినియోగం చేస్తున్న పాక్



ఉగ్రవాద నిరోధక చట్టాలను పాక్ దుర్వినియోగం చేస్తోందని మానవహక్కుల సంస్థ 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' ఆందోళన వ్యక్తం చేసింది. ఈ చట్టాలను బలోచ్ ఉద్యమకారుల అణచివేతకు వాడుతోందని ఆరోపించింది. 1997 ఉగ్రవాద నిరోధక చట్టం కింద బలోచ్‌కు చెందిన 32 మందిని పాక్ తన వాచ్‌లిస్ట్‌లో చేర్చడాన్ని తప్పుబట్టింది. వారిలో ప్రత్యేక దేశం కోసం పోరాడే వారిని కూడా చేర్చిందని.. ఇది వారి హక్కులను పూర్తిగా కాలరాయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమ్నెస్టీ దక్షిణాసియా రీజనల్ డైరెక్టర్ బాబూ రామ్ మాట్లాడుతూ.. ప్రత్యేక దేశం కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న బలోచ్ ప్రజలను పాక్ ఉగ్రవాదులుగా చిత్రీకరిస్తోందన్నారు. దీనివల్ల వారి స్వేచ్ఛ, గోప్యత, ఉద్యమానికి సంబంధించిన ప్రాథమిక హక్కులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.

**అఫ్గాన్-పాక్ బోర్డర్ మూసివేత ఎఫెక్ట్..**
**కిలో టమాటా ధర 600 పాకిస్థానీ రూపాయలు**

పాక్ తన వాచ్‌లిస్ట్‌లో పలువురు మహిళా బలోచ్ కార్యకర్తల పేర్లను కూడా చేర్చి.. తన హద్దులను దాటిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనివల్ల వారు కఠినమైన పర్యవేక్షణ, ప్రయాణ ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని, వారి బ్యాంకు ఖాతాలు కూడా ఫ్రీజ్ అవుతాయని పేర్కొంది. బలోచ్ ఉద్యమకారులకు వ్యతిరేకంగా పాక్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రశ్నించే అవకాశం కూడా వారికి లేకుండా ఉండేందుకు ఉగ్రవాద నిరోధక చట్టాలను ఉపయోగిస్తోందని తెలిపింది. పాక్ చేస్తున్న ఇటువంటి కుట్రలను అడ్డుకోవాలంటే అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలకు అనుగుణంగా ఆ దేశం ఉగ్రవాద నిరోధక చట్టాలను సవరించాలని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ డిమాండ్ చేసింది. బలోచిస్థాన్ ప్రాంతాన్ని ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేయడం కోసం బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఏర్పడింది. పాక్‌లోని అత్యధిక ఖనిజ నిల్వలున్న ప్రావిన్స్‌గా బలోచిస్థాన్‌ను పేర్కొంటారు. ఇక్కడ చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయువు తదితర వనరులు పుష్కలంగా ఉన్నాయి. దీంతో ప్రత్యేక దేశం కోసం బలోచ్ ప్రజలు దశాబ్దాలుగా పోరాడుతున్నారు.

## మూన్‌లైటింగ్ ఆరోపణలు.. అమెరికాలో భారతీయుడికి 15 ఏళ్ల జైలు శిక్ష!



భారత సంతతికి చెందిన మెహుల్ గోస్వామి అనే వ్యక్తి అమెరికాలో అరెస్టయ్యాడు. మూన్‌లైటింగ్ చేయడమే అతడి అరెస్టుకు కారణం. ఒక వ్యక్తి సాధారణ ఉద్యోగ సమయం తర్వాత కూడా మరో ఉద్యోగం చేయడాన్ని మూన్‌లైటింగ్ అంటారు. అసలేం జరిగిందంటే.. న్యూయార్క్ వాసి అయిన గోస్వామి న్యూయార్క్ స్టేట్ ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సర్వీసెస్‌లో పనిచేస్తున్నాడు. ఇది అతడి ప్రాథమిక ఉద్యోగం. ఈ సమయంలో అతడు మాల్టాలోని గ్లోబల్‌ఫౌండ్రీస్ సెమీకండక్టర్ కంపెనీలో కాంట్రాక్టర్‌గా కూడా విధులు నిర్వహిస్తున్నాడు. 2022 నుంచి అతడు ఇందులో కాంట్రాక్టర్‌గా ఉన్నాడు. ఇ మెయిల్‌ల ఆధారంగా గోస్వామి మూన్‌లైటింగ్‌కు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. రాష్ట్ర నిధుల్లోంచి దాదాపు రూ.44 లక్షలు దొంగతనం కూడా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వర్తించాల్సిన సమయంలోనే.. ప్రైవేటు కంపెనీ కోసం పనిచేస్తుండటంతో అక్టోబరు 15న అధికారులు అతడిని అరెస్టు చేశారు. 'నిజాయతీగా సేవ చేసేందుకే ప్రభుత్వ ఉద్యోగులకు ఆ బాధ్యతలు అప్పగిస్తారు. గోస్వామి దాన్ని తీవ్రంగా ఉల్లంఘించాడు. రాష్ట్రం కోసం పనిచేస్తున్నా అని చెప్పుకుంటూ.. మరో కంపెనీ కోసం పూర్తి సమయం కేటాయించాడు. ఇది పన్ను చెల్లింపుదారుల డబ్బుతో సహా ప్రజా వనరులను దుర్వినియోగం చేయడమే' అని ఇన్‌స్పెక్టర్ జనరల్ లూసీ లాంగ్ పేర్కొన్నారు. ఇటీవల అధికారులు గోస్వామిని కోర్టులో హాజరుపరచగా.. అతడు బెయిల్ లేకుండానే విడుదలయ్యాడు. అయితే, కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతుంది. ఇందులో నేరం రుజువైతే అతడికి 15 ఏళ్లు జైలు శిక్ష పడుతుంది. ఇక, గోస్వామి అరెస్టు నేపథ్యంలో మూన్‌లైటింగ్ గురించి మరోసారి చర్చ జరుగుతుంది.

## స్వేచ్ఛా హక్కులపై భారత్‌కు ఐక్యరాజ్య సమితి సూచన



మైనారిటీల రక్షణ, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులను కాపాడేందుకు భారత్ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్‌గా ఉన్న స్విట్జర్లాండ్ వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్ గట్టిగా స్పందించారు. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఐరాస నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించలేవని స్పష్టం చేశారు. ఐరాస 80వ వార్షికోత్సవం సందర్భంగా పోస్టల్ స్టాంపు విడుదల చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వివాదాల యుగంలో శాంతి అవశ్యమని జైశంకర్ అన్నారు. ప్రస్తుతం ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లోకి వెళుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో ఐక్యరాజ్య సమితిలో అంతా సరిగా లేదని అన్నారు. ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని పిలుపునిచ్చారు. ఐక్యరాజ్య సమితిలో మార్పులు జరిగేలా సంస్కరణలు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఐక్యరాజ్య సమితికి భారత్ ఎప్పుడూ బలమైన మద్దతుదారుగానే ఉంటుందని, అలాగే కొనసాగుతుందని తెలిపారు. కానీ ఐక్యరాజ్య సమితి నిర్ణయాలు దాని సభ్యత్వాన్ని, ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించవని వ్యాఖ్యానించారు. జాత్యాహంకారం, వివక్ష, విదేశీయులపై విద్వేషం వంటి అంతర్గత సవాళ్లను స్విట్జర్లాండ్ ఎదుర్కొంటున్న సంగతిని ఆయన ప్రస్తావించారు.

# బోసన్ అడ్డంకులకు చెక్

**నిజామాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన ఎన్నికల హామీలలో కీలకమైనది వరిలో సన్నవడ్లకు క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ అందించే పథకం. అయితే ఈ పథకం అమలులో ఆలస్యం అవుతోంది. గత యాసంగిలో ధాన్యం కొనుగోలు చేసి ఆరు నెలలు గడుస్తున్నా.. సన్న ధాన్యం బోనస్ డబ్బులు నేటికీ పూర్తిగా చెల్లించలేదు.ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసినప్పటికీ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొద్ది మంది రైతుల ఖాతాల్లో మాత్రమే డబ్బులు జమ అయ్యాయి. సుమారు 90 శాతం రైతుల ఖాతాల్లో ఈ బోనస్ డబ్బులు ఇంకా జమ కాలేదు. దీనికి ప్రధాన కారణం సన్న వడ్లకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన కొన్ని ప్రమాణాల పాటించకపోవడమేనని తెలుస్తోంది. కాంగ్రెస్ హామీకి రైతుల్లో విశేష స్పందన లభించింది. అయినప్పటికీ.. బోనస్ సొమ్ము ఖాతాల్లో జమ కాకపోవడంపై రైతుల్లో అసంతృప్తి నెలకొంది. సన్న వడ్లు పండించినప్పటికీ.. నిర్దేశించిన ప్రమాణాలు పాటించకపోవడం వల్ల కొంతమంది రైతులకు బోనస్‌లు జమ కావడం లేదని వ్యవసాయ అధికారులు స్పష్టం చేస్తున్నారు. రైతులు బోనస్ పొందాలంటే ధాన్యం నాణ్యత విషయంలో వ్యవసాయ శాఖ నిర్దేశించిన నియమాలను తప్పనిసరిగా పాటించాలి. వడ్ల గింజ పొడవు, వెడల్పుల నిష్పత్తి సరిగా ఉండాలి. గింజ పొడవు 6 మిల్లీమీటర్లు, వెడల్పు 2 మిల్లీమీటర్ల కంటే ఎక్కువగా ఉండాలి. గ్రెయిన్ కాలిపర్ మెషీన్‌తో కొలిచినప్పుడు.. వడ్ల పొడవు, వెడల్పుల నిష్పత్తి 2.5 మిల్లీమీటర్ల కంటే ఎక్కువగా ఉండే ధాన్యానికి మాత్రమే బోనస్ కోసం ప్రాధాన్యం ఇస్తారు.ఈ కొలతల నిబంధనలు సరిగా లేకపోతే.. ఆ ధాన్యాన్ని సన్నవడ్ల రకంగా గుర్తించడానికి అధికారులు నిరాకరిస్తున్నారు. దీనివల్ల బోనస్ డబ్బులు రైతులకు చేరడం లేదు. సరైన సన్నవడ్ల దిగుబడి పొందాలంటే.. విత్తనాల ఎంపికలో రైతులు తప్పక జాగ్రత్త వహించాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం.. తెలంగాణలో ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోళ్లు మొదలైన సందర్భంగా.. రైతులు తమ పంట నాణ్యత విషయంలో జాగ్రత్తలు తీసుకుని.. బోనస్‌కు అర్హత పొందేలా ప్రయత్నించాలని ప్రభుత్వం సూచిస్తోంది

**అక్రమ మార్గాలు..**

మరో వైపు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో పేద ప్రజలకు పంపిణీ చేయాల్సిన ప్రభుత్వ సన్నబియ్యం పక్కదారి



పడుతున్నట్టు సమాచారం అందుతోంది. నిత్యం నిరుపేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని దళారులు వెంకటియ తండా , గిరిపురం ,చిల్లంచర్ల, గ్రా మాల నుంచి అత్యధికంగా రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తున్నా, సంబంధిత అధికారులు ఈ విషయంపై దృష్టి సారించడం లేదన్న ఆ రోపణలు వినిపిస్తున్నాయి.తెలంగాణ అన్నపూర్ణగా విరాజిల్లుతున్నా, ప్రభుత్వం ఉచితం గా ఇస్తున్న ఈ బియ్యం కొందరి కక్కుర్తి కారణంగా లాభార్జనకు సాధనంగా మారుతోం ది. మరిపెడ మండలం నుండి సూర్యాపేట జిల్లా వంటి సరిహద్దు ప్రాంతాలకు ఈ బి య్యాన్ని రహస్యంగా తరలిస్తున్నట్లు సమాచారం. నల్లబజారులో సాగుతున్న ఈ వ్యా పారంలో, మార్కెట్లో కిలో రూ.50 నుంచి రూ.90 వరకు పలుకుతున్న సన్నబియ్యాన్ని దళారులు రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి కేవలం రూ.10 నుండి రూ.15 ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు. పేదల ఆకలిని పెట్టుబడి గా మార్చుకొని ఈ దందా గిరిపురం,అనేపురం, చిల్లంచర్ల కేంద్రంగా సాగుతోంది.సేకరించిన ఈ బియ్యాన్ని కాకరావయి ప్రాంతా నికి భారీఎత్తున చేరవేసి, అధిక ధరలకు అమ్ముకుంటూ లాభాలను ఆర్జిస్తున్నారు. దళారుల ముఠా చాకచక్యంగా ఈ అక్రమ రవాణాను నడుపుతున్నా, అధికారులు కేవ లం నామమాత్రపు చర్యలు తీసుకుని, చేతు లు దులుపుకుంటున్నారనే విమర్శలు ఉన్నా యి. నిబంధనలను బేఖాతరు చేస్తూ, పేదల సరుకును దోచుకుంటున్న ఈ అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నారు. అధికారు లు వెంటనే మేల్కొని ఈ సన్నబియ్యం దారి మళ్లింపును పూర్తిస్థాయిలో అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.సన్నబియాన్ని ప్రతి ఒక్కరు అమ్ముకుంటున్నారు. అలా అమ్ముకోకుండా తినటం వల్ల లబ్ధిదారులకు చాలా ఆరోగ్యంగా ఉంటుంది. దాంట్లో ఒక రకమైన బాల పోషకాలు కలిగిన మెడిసిన్ ఉం టుంది. కాబట్టి దాన్ని తినటం లబ్ధిదారులు ఆరోగ్యకరంగా

# నిద్రలోనే సజీవ దహనం

-మొదటిపేజీ తరువాయి

తర్వాత, వాటి ఆధారంగా మృతులను గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు బంధువులు సంయమనం పాటించాలని ఆయన కోరారు. మరోవైపు, ఈ ప్రమాదంలో గాయపడిన వారి గురించి కూడా సూపరింటెండెంట్ వివరాలు తెలిపారు. మొత్తం 12 మందికి ఆసుపత్రిలో వైద్యం అందించగా, స్వల్ప గాయాలైన 8 మందికి ప్రథమ చికిత్స చేసి డిశ్చార్జి చేసినట్టు చెప్పారు. ప్రస్తుతం నలుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. వీరిలో ఒకరికి తల, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయని, మిగిలిన ముగ్గురి పరిస్థితి మెరుగ్గానే ఉందని ఆయన వివరించారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున, గాయపడిన క్షతగాత్రులకు రూ. 2 లక్షల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా, ప్రైవేట్ బస్సుల వేగ నియంత్రణ, భద్రతా చర్యలపై చర్చించేందుకు త్వరలోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల రవాణా మంత్రులు, అధికారులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. శు క్రవారం తెల్లవారుజామున హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్‌కు చెందిన ఓ ప్రైవేట్ బస్సు బైక్ ఢీకొట్టింది. ఈ క్రమంలో మంటలు చెలరేగి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ దారుణ ఘటనలో బైకర్ శివశంకర్‌తో సహా 20 మందికి పైగా ప్రయాణికులు సజీవ దహనమైనట్లు సమాచారం. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులకు కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. బస్సులో నుంచి దూకడంతో ప్రయాణికుల కాళ్లు, తలకు గాయాలయ్యాయి. ఘటన తర్వాత ఆస్పత్రికి వచ్చిన 11 మంది బాధితుల్లో ప్రస్తుతం నలుగురికి వైద్యం కొనసాగుతోంది. స్వల్ప గాయాలైన మరికొందరు ప్రాథమిక చికిత్స అనంతరం తమ స్వస్థలాలకు బయలుదేరారు.

**సీఎం – పీఎం దిగ్భ్రాంతి**

సీఎం రేవంత్ రెడ్డి ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏపీ





అధికారులతో మాట్లాడి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బాధితుల కోసం హైదరాబాద్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను కూడా ఏర్పాటు చేశారు. గద్వాల కలెక్టర్, ఎస్పీని ఘటనాస్థలికి వెళ్లాలని ఆదేశించారు. ఈ ఘోర ప్రమాదంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున ప్రధాని సహాయ నిధి నుంచి పరిహారం ప్రకటించారు.

కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై తెలంగాణ సీఎం ఆరా

హైదరాబాద్: కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సీఎస్? రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిలతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తక్షణమే ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వెంటనే హెల్ప్? లైన్? ఏర్పాటు చేయాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సాయం అందించేందుకు జెన్?కో సీఎండీ హరీష్?ను వెంటనే ప్రమాదం జరిగిన చోటుకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు.

గద్వాల కలెక్టర్, ఎస్పీ అక్కడే అందుబాటులో ఉండాలని, బాధిత కుటుంబాలకు అండదండగా ఉండాలని సూచించారు. మృతుల గుర్తింపుతో పాటు క్షతగాత్రులకు అవసరమైన వైద్యసాయం అందించే చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ప్రమాద ఘటనపై తెలంగాణ ప్రభుత్వం హెల్ప్ లైన్ ఏర్పాటు చేసింది

ఎం.శ్రీరామచంద్ర- అసిస్టెంట్ సెక్రటరీ-991291954

ఈ.చిట్టిబాబు-సెక్షన్ ఆఫీసర్-9440854433

గద్వాల్ కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూం నంబర్-9502271122

కలెక్టరేట్‌లోని హెల్ప్ డెస్క్ నంబర్ 9100901599-9100901598

కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కంట్రోల్ రూం నంబర్ 9100901604

గద్వాల్ పోలీస్ ఆఫీసు కంట్రోల్ రూమ్ నం. 8712661828

బాధిత కుటుంబాలు.. ఈ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ తెలిపారు.

## చరిత్రలో ఇదే తొలిసారి

-మొదటిపేజీ తరువాయి

తమ సమస్యలను ఫోకస్ చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వివిధ కారణాలు పేర్కొంటూ ఉప ఎన్నికలో పోటీ చేయడానికి నామినేషన్లు దాఖలు చేశారు. దాఖలుకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు, ఇతరులు రూ.10 వేలు చెల్లించి మరీ నామినేషన్లను దాఖలు చేశారు. ప్రధానంగా రీజినల్ రింగ్? రోడ్డు భూసేకరణ నిర్వాసితులు ప్రభుత్వ తీరును నిరసిస్తూ తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వేశారు. 12 మంది ప్రస్తుతం పోరు రంగంలో ఉన్నారు. నిరసనగా నామినేషన్లు : యాచారం ఫార్మాసిటీ భూ నిర్వాసితులు 10 మంది నామినేషన్లు దాఖలు చేశారు. తగిన పరిహారం ఇవ్వలేదని, తమ భూములు తిరిగి అప్పగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఒక సామాజిక వర్గం తరఫున ఏకంగా 10 మంది నామినేషన్ వేశారు. ఉద్యోగ నియామక ప్రకటనలు లేవని నిరసిస్తూ నిరుద్యోగ జేఏసీ తరఫున 13 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. తమకు పింఛన్లు సక్రమంగా రావడం లేదని పెన్షన్‌దారుల తరఫున 9 మంది సీనియర్ సిటిజన్లు నామినేషన్లు వేశారు. తెలంగాణ ఉద్యమకారుల తరఫున ఒకరు నామినేషన్? సమర్పించారు. ఓటర్ల తుది జాబితా ప్రకటన : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ వెల్లడించారు. ఉపఎన్నికపై శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించి వివరాలు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 2,08,561 మంది పురుషులు, 1,92,779 మంది మహిళలని తెలిపారు. ఎన్నికల ప్రకటన తర్వాత జూబ్లీహిల్స్‌లో 2,383 మంది కొత్తగా ఓటర్లు పెరిగారన్నారు. తనిఖీల్లో భాగంగా ఇప్పటి వరకు రూ.2.84 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. రూ.3.69 లక్షల విలువ చేసే 512 లీటర్ల మద్యం పట్టుబడిందని, ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు ఉన్నందున ఒక్కో పోలింగ్ బూత్‌లో నాలుగు బ్యాలెట్ యూనిట్స్, ఒక వీవీ ప్యాట్ వినియోగించనున్నట్లు ఆర్?.వి. కర్ణన్? తెలిపారు.

## కేసులు పెట్టి లోపలేస్తాం

-మొదటిపేజీ తరువాయి

వేధింపులని ట్రావెల్స్ యజమానులు ఆరోపిస్తున్నారని పొన్నం కీలక వ్యాఖ్యలు చేశారు. దాని వల్ల ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు వివరాలు లభించడం లేదని మండిపడ్డారు. ప్రమాదానికి గురైన బస్సు ఒడిషాలో రిజిస్ట్రేషన్ అయిందని పేర్కొన్నారు. తెలంగాణ, ఏపీ, కర్ణాటక రవాణా మంత్రులతో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రమాదాల నివారణ కోసం చర్యలు చేపడతామని మంత్రి పొన్నం ఉద్ఘాటించారు. కర్నూలు ఘటనపై సమగ్ర విచారణ జరపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బస్సు ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. బస్సుల్లో భద్రతా చర్యలపై నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. బస్సుల ఓవర్‌స్పీడ్ నియంత్రణకు కమిటీ వేస్తున్నట్లు పొన్నం ప్రకటించారు. ప్రైవేట్ ట్రావెల్స్ వ్యవస్థను నియంత్రించే ప్రయత్నం చేయడానికి సిద్ధం అవుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## కాటేస్తున్న కల్తీ కల్లు


**నిజామాబాద్ :** కల్తీ కల్లు కాటేస్తుంది. కల్తీ కల్లు కు ప్రాణాలు హరి మంటున్నాయి. కామారెడ్డి జిల్లాలో పలు సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండలం తాండూరు గ్రామంలో కల్తీ కల్లు కు బానిస గా మారి ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. కల్తీ కల్లు తాగుదామని వెళ్తే కాటికి పంపేశారు..కల్తీ కల్లు లో ఏమేం కలుపుతున్నారో తెలుసా..! కల్తీ కల్లు ప్రాణాలు తీస్తుందని తెలిసినా.. చాలా మంది దానికి అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. తక్కువ ధరకే దొరుకుతుండ టంతో కల్లు కాంపౌండ్లలోకి వెళ్లి ఆ కల్తీ కల్లు, రసాయనాలు కలిపిన కల్లు తాగి.. ఆరోగ్యాలు పాడు చేసుకుంటు న్నారు. కల్తీ కల్లు తాగి ప్రాణాలు కోల్పోతున్నా పరిస్థితిలో మాత్రం మార్పు రావడం లేదు.సహజంగా చెట్ల నుంచి వచ్చే కల్లులో రసాయనాలు, నీళ్లు, ఇతర పదార్థాలు కలిపి భారీ మొత్తం లో తయారు చేసి కల్లు కాంపౌండ్లలో విక్రయిస్తున్నారు. ఇలాంటి కల్లు తాగడం వల్ల అవయవాలు పనిచేయకుండా పోయి ప్రాణాంతకంగా మారుతోంది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్లు తాగడం చాలా మందికి ఒక అలవాటుగా ఉంటుంది. కేవలం మత్తు కోసమే కాకుండా.. కల్లులో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయని చెబుతూ ఉంటారు.అందుకే ఊర్లలో కల్లు తాగడం అనేది పెద్ద సమస్యగా, వింతగా చూడరు. కానీ పట్టణ ప్రాంతాలకు వచ్చేసరికి స్వచ్ఛమైన కల్లు దొరకడం చాలా కష్టం. కల్లులో రసాయనాలు, ఇంకా వేరే వేరే పదార్థాలు కలిపి.. కల్తీ చేసి.. కల్లు కాంపౌండ్లలో విక్రయిస్తున్నారు. ఇదే ఇప్పుడు పట్టణ ప్రజల ప్రాణాలపైకి తీసుకువస్తోం ది. కల్తీ కల్లు తాగి.. అస్వస్థతకు గురి కావడం, దానికి అలవాటై అనారోగ్యం పాలు కావడం, చివరికి ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు కూడా చోటు చేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కల్తీ కల్లు తాగి చనిపోయిన సంఘటనలు వెలుగుచూసిన ప్రతీసారి.. అధికారులు హడావుడి చేసినా.. పరిస్థితిలో మాత్రం మార్పు రావడం లేదు.కల్తీ కల్లులో కలిపే రసాయనాలు మనుషుల మరణానికి దారితీస్తాయి. లేదా దీర్ఘకాలికంగా శరీరంలోని అవయవాలను పూర్తిగా దెబ్బతీసి మృతికి కారణం అవుతు న్నాయి. కల్తీ కల్లు తాగడం వల్ల మనుషులకు చాలా దుష్ప్రభావాలు ఉంటాయి. కొం దరికి వెంటనే మరికొందరికి దీర్ఘకాలంలో ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. కల్తీ కళ్ళు సేవించి 19 ఏళ్ల యువకుడు మృతి తాజాగా కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గ నాగిరెడ్డిపేట మండలంలో, జరుగుతున్న కల్తీ కళ్ళు విషయం వెలుగుచూసిన కల్తీ కల్లు ఘటన మరోసారి.. చర్చకు దారితీసింది. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండలం తాండూరు గ్రామానికి చెందిన ధ్యాకమొల్ల,కుమార్ అనే 19 సంవత్సరాలు యువకుడు కూలి పని చేసుకుంటూ కల్తీ కల్లు సేవించడం వల్లే మృతుడి చావుకి కారణమని పరిసర ప్రాంతంలోని ప్రజలు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మద్యానికి బానిసై,కల్తీ కల్లు తాగి కుటుంబ సభ్యులను తరుచూ బాధపెట్టేవాడు.మృతిడికి,పెళ్లి కాలేదు.మృతుడికి అన్న నాగరాజు ,హైదారాబాద్ లో కూలి పనులు చేసుకుని జీవిస్తాడు.మృతుడి మరణం తో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నట్లు స్థానికులు తెలిపారు. కనీసం అధికారులు ఇకనైనా యువకులను మత్తుకు అలవాటు పడకుండా కల్తీ కల్లుకాటుకు మృత్యువాత పడకుండా కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# విద్య రాని వ్యక్తి విద్యా శాఖ మంత్రి

-మొదటిపేజీ తరువాయి

భట్టి గారు దళిత మంత్రిగా ఉన్నారు మీరైనా పట్టించుకోండి అంటే పట్టించుకోలేదు. జాబులు నింపండి అంటే జేబులు నింపుకుంటున్నరు. గల్లా పెట్టెలు నింపుకుంటున్నరు. విద్య రాని వ్యక్తి విద్య శాఖ మంత్రి. అతి ఎక్కువ క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి హోం మంత్రిగా ఉన్నారని హరీశ్‌రావు విమర్శించారు. మా ప్రభుత్వం టీఎస్ ఐపాస్ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించింది. నేడు ఈ ప్రభుత్వం మంత్రులు, ముఖ్యమంత్రి గన్నులు పెట్టి బెదిరిస్తున్నరు. రేవంత్ రెడ్డి గన్ ఇచ్చి పంపించాడు అని మంత్రి కుమార్తె చెప్పింది. ఐఏఎస్ ఆఫీసర్ వీఆర్ఎస్‌తో మధ్యలోనే వెళ్లిపోతున్నడు. లక్షా 64వేల ప్రభుత్వ ఉద్యోగాలను బిఆర్ఎస్ ఇచ్చింది. గ్రూప్ 1, గ్రూప్ 2 ఆలస్యం అయ్యింది. 95 శాతం లోకల్ రిజర్వేషన్ సాధించాం. నోటిఫికేషన్లు ఇచ్చింది బిఆర్ఎస్, పరీక్ష పెట్టింది బిఆర్ఎస్, ఫిజికల్ టెస్టు పెట్టింది బిఆర్ఎస్, ఎంపిక చేసింది బిఆర్ఎస్. నియామకపత్రాలు ఇచ్చింది రేవంత్. దీంతో 60వేల ఉద్యోగాలు ఇచ్చినా అని ప్రచారం చేసుకుంటున్నడు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు మండిపడ్డారు.

అందులో 15400 ఎస్సై కానిస్టేబుల్ నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. 9 వేల గురుకులాల ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. 8 వేల గ్రూప్ 4 నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. హెల్త్ డిపార్టుమెంట్‌లో 7 వేల ఉద్యోగాలు ఇచ్చింది బిఆర్ఎస్. జేఎల్ 1300, ఆరు వేల టీచర్ల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. అచ్చంగా కాంగ్రెస్ నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేసింది కేవలం 10 వేల ఉద్యోగాలు మాత్రమే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. వెంటనే 2 లక్షల



ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మేం హామి ఇస్తున్నాం. అసెంబ్లీ వేదికగా మీకోసం పోరాటం చేస్తం. మొన్న అడిగితే ఒక్కటే నాడు అసెంబ్లీ పెట్టి పారిపోయిండు. అసెంబ్లీ పెట్టడానికి కూడా భయమే. జెన్కో, జీపీవో, పోలీసు, డిప్యూటీ సర్వేయర్, ఇతర గ్రూప్స్ నోటిఫికేషన్ల కోసం బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది. అన్ని జిల్లా కేంద్రంలో బాకీ కార్డులు పెట్టి యువతను ఏకం చేస్తం. ప్రత్యక్ష పోరాటం బిఆర్ఎస్ చేస్తుంది. మీకు అండగా ఉంటది అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

**ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేసారు.**

సీఎం రేవంత్.. దమ్ముంటే పోలీసులు లేకుండా అశోక్‌నగర్ రా.. హరీశ్‌రావు సవాల్

సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పోలీసులు లేకుండా ఒక్కసారి అశోక్‌నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. బట్టలూడదీసి ఊడగొడుతారు అని హరీశ్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. ఇచ్చిన మాట నిలుపుకో అని బాకీ కార్డులు రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేసారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లతో అశోక్ నగర్, సరూర్ నగర్ స్టేడియంలో మీటింగులు పెట్టించారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయ మాటలు చెప్పారు. మోసం చేసారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు గానీ, రెండు నెలల ముందే మద్యం నోటిఫికేషన్లు ఇచ్చిండు. జాబ్ క్యాలెండర్ అని జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసారు. జాబ్ క్యాలెండర్‌లో చెప్పినట్లు ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా రేవంత్ రెడ్డి. 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ బోగస్. రాజీవ్ యువ వికాసం వికసించకముందే వాడిపోయింది. జూన్ 2 నాడు 5 లక్షల మంది నిరుద్యోగులకు యువ వికాసం కింద సాయం చేస్తం అన్నడు. మాటలు బోగస్ హామీలు బోగస్ అయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిండు. రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించేందుకు మీ చేతిలో అవకాశం ఉంది. కొంతమంది నిరుద్యోగులు కూడా నామినేషన్లు వేసారు. కాంగ్రెస్ పార్టీని చిత్తుగా జూబ్లీహిల్స్‌లో ఓడించాలె. ఆనాడు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బస్సు యాత్ర చేసారు. కాంగ్రెస్‌కు సురుకు పుట్టాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు నిరుద్యోగులు దండు కట్టాలె. నిరుద్యోగ యువకులే కాంగ్రెస్‌ను ఓడించారనే విషయం రాహుల్ గాంధీకి అర్థం కావాలె. తనతప్పు తాను తెలుసుకునేందుకు మనం కాంగ్రెస్‌ను ఓడించాలె అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# తేనెటీగల దాడిలో గాయపడ్డ15 మంది రైతు కూలీలు

**సామాన్యుడి అస్త్రంకోనరావుపేట :** కోనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన దాదాపు 15 మంది పత్తి కూలీలపై తేనెటీగలు ఒకేసారి దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటన కనగర్తి- సుద్దాల గ్రామాల మధ్య జరిగింది.? వివరాల్లోకి వెళితే.. వెంకట్రావుపేట గ్రామానికి చెందిన 15 మంది కూలీలు ఉదయం పత్తి చేనులో పత్తి తీస్తున్న క్రమంలో సమీపంలోని తేనెపట్టు నుంచి ఒక్కసారిగా తేనెటీగల గుంపు లేచి వారిపై దాడి చేసింది. తేనెటీగల దాడి తీవ్రత ఎక్కువగా ఉండటంతో కూలీలు భయంతో పరుగులు తీశారు. దాడిలో పలువురు కూలీలు స్పృహ కోల్పోయారు. మరికొందరు తేనెటీగల కుట్టడంతో నొప్పితో రోదిస్తూ కనిపించారు. ?కూలీల ఆర్తనాదాలు విన్న స్థానికులు, చుట్టుపక్కల పొలాల్లో ఉన్న రైతులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వారి సహాయంతో గాయపడిన కూలీలను హుటాహుటిన చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్థానికులు స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. గాయపడిన వారిలో లావణ్య, సుమలత,



దేవేంద్ర, కర్ణ, మమత, లత, తేజ, శృతి, రజిత మరో పదిమంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిని సివిల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వివాదాల పరిష్కారంలో వైఫల్యాల

**కప్పిపుచ్చుకోవడానికి**

**నందిగామ నియోజకవర్గాన్ని , ప్రజాప్రతినిధులను అనవసర వివాదాల్లోకి లాగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము!**

**౧ శ్రీమతి తంగిరాల సౌమ్య, నందిగామ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్**

**సామాన్యుడి అస్త్రం ఎన్టీఆర్ జిల్లా :** తిరువూరు శాసనసభ్యులు శ్రీ కొలికపూడి శ్రీనివాసరావు తమ వివాదాలను సమర్థించుకోవడానికి, మా నందిగామ నియోజకవర్గాన్ని, ఇక్కడి ప్రజాప్రతినిధులపై అసత్య ఆరోపణలతో అకారణంగా వివాదంలోకి లాగాలని ప్రయత్నించిన తీరు తీవ్ర అభ్యంతరకరం, దురదృష్టకరం. నిన్నటిదాకా 'నా దైవం' అంటూ కీర్తించిన ఎంపీ శ్రీ కేసినేని శివనాథ్ (చిన్ని) పై అర్థరహితమైన నిందలు వేయడాన్ని కూడా శ్రీమతి తంగిరాల సౌమ్య శుక్రవారం నాడు ఒక ప్రకటనలో మాట్లాడుతూ తీవ్రంగా ఖండించారు. రాజకీయ అపరిపక్వత: తన ఒంటికి అంటిన బురదను ఇతరులకు రుద్దాలని చూడడం.... ఏ ప్రజా ప్రతినిధి అయినా తమ సమస్యలను, నియోజకవర్గ అంశాలను పార్టీ యొక్క అంతర్గత వేదికల్లో, అధిష్టానం వద్ద మాత్రమే చర్చించి సామరస్యంగా పరిష్కరించుకోవాలి. ఈ కనీస రాజకీయ క్రమశిక్షణను విస్మరించి, తన ఒంటికి అంటుకున్న 'బురద'ను కడుక్కోవడానికి బదులు, దాన్ని పక్కవారిపైనా పూయాలని చూడటం రాజకీయ అపరిపక్వతకు పరాకాష్ట. మీడియాలో బహిరంగ చర్చల ద్వారా వ్యక్తిగత సమస్యలు జటిలమవుతాయే తప్ప, పరిష్కారం లభించదు. ఈ రకమైన క్రమశిక్షణా రాహిత్యం పార్టీ ప్రతిష్టకు తీరని భంగం కలిగిస్తుంది. ఇది తక్షణమే ఆగిపోవాలని అధిష్టానం దృష్టికి తెలియజేస్తున్నాను. నందిగామకు చిన్ని అనుబంధం: అసత్య ప్రచారానికి అతీతమైన దృఢబంధం: విజయవాడ ఎంపీ శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) నందిగామ ఎమ్మెల్యేగా నాకు, మా నియోజకవర్గానికి ఎలాంటి విభేదాలు లేవని, మా మధ్య అత్యంత సమన్వయం ఉందని సగర్వంగా తెలియజేస్తున్నాను. శ్రీ కొలికపూడి చేస్తున్న అసత్య ప్రచారాలు మా దృఢమైన అనుబంధాన్ని ఏమాత్రం ప్రభావితం చేయలేవు. అభివృద్ధి సారథ్యం: మా నందిగామకు కొత్త దశ-దిశ నిర్దేశించే అనేక ముఖ్యమైన ప్రాజెక్టుల వెనుక శ్రీ చిన్ని కృషి అమూల్యమైనది: వంద పడకల ఆసుపత్రి, కేంద్రీయ విద్యాలయం, ఆయుష్ హాస్పిటల్, రైల్వే లైన్ అభివృద్ధి, అలాగే తాగునీటి మరియు సాగునీటి పథకాల పునరుద్ధరణకు నిధుల కేటాయింపులు సాధించడంలో ఆయన పాత్ర అత్యంత విలువైనది. నాయకత్వ పర్యటన: మా ప్రియతమ నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు మొట్టమొదటిసారి ' కార్యక్రమం ప్రారంభోత్సవానికి నందిగామకు తీసుకురావడంలో ఎంపీ సహకారం కీలకం ఇలాంటి దృఢమైన సహకార అనుబంధంపై విభేదాలున్నట్లు అసత్య ప్రచారం చేయడం, ప్రజలను తప్పుదోవ పట్టించాలనే నిస్సిగ్గు ప్రయత్నం తప్ప మరొకటి కాదు. నిరాధార ఆరోపణలు: ఇసుక, మున్సిపల్ ఎన్నికల వాస్తవాలు: మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల విషయంలో కొలికపూడి చేసిన వ్యాఖ్యలు నిజం లేని ఆరోపణలు. సమాన స్థాయి కలిగిన సీనియర్ నాయకులలో సమతుల్యత సాధించడానికి కొంత సమయం పట్టింది అంతే పార్టీ మార్గదర్శకాలు, సూచనలను అనుసరించి, ఎంపీ శ్రీ చిన్ని తో సంపూర్ణ ఏకాభిప్రాయంతోనే తుది నిర్ణయం తీసుకున్నాము ఇందులో ఎవరి జోక్యం, విభేదాలు లేవనేది వాస్తవం నందిగామ ప్రజలందరికీ తెలుసు. ఇక, ఇసుక గురించి ఆయన మాట్లాడిన వ్యాఖ్యలు అర్థరహితం. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజలకు అవసరమైన ఇసుకను అందుబాటులో ఉన్న చోట ఉచితంగా తోలుకెళ్తున్న సందర్భంలో, అది అక్రమ ఆదాయం



అయ్యే అవకాశమే లేని పరిస్థితి ఉంది. వాస్తవాలు తెలియకుండా బురద జల్లాలనే ధోరణిని తీవ్రంగా నిరసిస్తున్నాము. శ్రీ కొలికపూడి శ్రీనివాసరావు పార్టీ సీనియర్ నాయకుడిగా, తనకు ఏర్పడిన సమస్యను రాజకీయ పరిణతితో, పార్టీ అధిష్ఠానం వద్ద చర్చించి, సామరస్యంగా పరిష్కరించుకోవాలి. వ్యక్తిగత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి మీడియాలో నిరాధారమైన ఆరోపణలతో ఇతరులను వివాదాల్లోకి లాగాలనే వైఖరిని మేము మరోసారి తీవ్రంగా ఖండిస్తున్నాము. పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే ఈ తరహా వ్యాఖ్యలు వెంటనే నిలిపివేయాలంటూ శ్రీమతి తంగిరాల సౌమ్య తెలియజేశారు.

# కూరగాయల మార్కెట్ హమాలీ కూలీల రేట్లు పెంచాలి

**- స్పందించక పోతే నవంబర్ 12 తర్వాత సమ్మె కు పిలుపు నిస్తాం.**

**- ఏఐటియుసి హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.ఎ.గౌస్ హెచ్చరిక.**

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని:** గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచుకుంటే నవంబర్ 12 తర్వాత సమ్మె కు పిలుపు నిస్తామని ఏఐటియుసి హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.ఎ గౌస్ హెచ్చరించారు. శుక్రవారం గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో జరిగిన హమాలీ కార్మికుల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మార్కెట్లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు పాత కూలీ రేట్లు చెల్లిస్తున్నారనీ, కొత్త గా కూలీ రేట్లు పెంచాలని గత మూడు సంవత్సరాల నుండి వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ కు విన్నవించినప్పటికినీ పట్టించుకోవడం లేదని, దీని పై కరీంనగర్ లోని జిల్లా లేబర్ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందని దీని పై బుధవారం ఆయన కార్యాలయం లో చర్చించగా నవంబర్ 12 న సమస్యా పరిష్కారం కోసం మాట్లాడుకోవాలని ఆయన సూచించారని, నవంబర్ 12 న వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ కూలీ రేట్లు పెంచే విధంగా లేబర్



కమిషనర్ వద్ద కు రావాలని, లేకుంటే నవంబర్ 12 తర్వాత సమ్మె కు పిలుపు నిస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, గాలిపెల్లి సతీష్, రాంచందర్ జానీమియ బండారి రవి తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యాన్ని అరికట్టమని, కూటమి చేస్తున్న తప్పులను అవినీతిని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు



**సామాన్యుడి అస్త్రం ఎన్టీఆర్ :** మంగళగిరి డిజిపి కార్యాలయంలో సైబర్ క్రైమ్ పోలీస్ అధికారులకు వినతిపత్రం అందజేసిన వైసిపి నేతలు... సమగ్ర విచారన జరిపించి నింధితులను గుర్తించి వారి పై కఠినచర్యలు తీసుకోవాలని వైసిపి నేతల డిమాండ్.. కార్యక్రమంలో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అద్యక్షులు దేవినేని అవినాష్ మాజీ మంత్రులు జోగి రమేష్ వెలంపల్లి శ్రీనివాసరావు ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి

## నందిగామ నియోజకవర్గం సంబంధించి మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కు వ్యతిరేకం



**సామాన్యుడి అస్త్రం ఎన్టీఆర్ :** డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ ఈనెల 28వ తేదిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నిర్వహిస్తున్న "ప్రజా ఉద్యమ" కార్యక్రమాన్ని ప్రతి ఒక్క పార్టీ నాయకులు,కార్యకర్తలందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.బి ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని మండలాల నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, పలువురు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి..

**సామాన్యుడి అస్త్రం ఎన్టీఆర్:** కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదంలో పలువురు సజీవదహనం కావడంపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాదకర ఘటన తనను కలిచి వేసిందని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఆయన, వారికి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



అలాగే, చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డులో సీసీఐ కొనుగోళ్లు

**సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్**



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో నేటి నుండి సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ప్రారంభించారు. దాదాపు వెయ్యి క్వింటాళ్ల కు పైగా రైతులు పత్తిని మార్కెట్ కు తరలించారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో నేటి నుండి సిసిఐ పత్తిని కొనుగోలు చేస్తుందని తమ వద్ద ఉన్న పత్తిని అరబెట్టుకొని తేమ శాతం 8 నుండి 12 శాతం మధ్యలో ఉండేటట్టు రైతులు చూసుకోవాలని తేమ శాతం 12 దాటితే సిసిఐ కొనుగోలు చేయదని సిసిఐ అధికారులు అంటున్నారు. అదే విధం గా కాపస్ కిసాన్ యాప్ ద్వారా తమ మొబైల్ నంబర్ నుండి రిజిస్టర్ చేసుకోవాలని రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తమను సంప్రదించాలని సిసిఐ అధికారులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ మున్సిపల్ కమిషనర్ కి మరియు మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్




**సామాన్యుడి అస్త్రం జనగామ :** 14 వార్డ్ అంబేద్కర్ నగర్ నుండి మేము రిక్వెస్ట్ చేసిన రైల్వే ట్రాక్ వద్ద మరియు పోచమ్మ గుడి దగ్గర మరియు పార్క్ చుట్టూ పెరిగిన చెట్లని తొలగించమని ఒకరోజు జెసిపి తో క్లీన్ చేయమని చెప్పిన సమస్యకి స్పందించి ఇంత తొందరగా సమస్యను పరిష్కరించినందుకు మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి సర్ కి ప్రత్యేక ధన్యవాదాలు అలాగే గోపయ్య కి అలాగే జవాన్ కృష్ణ కి మున్సిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియ జేసుకుంటు న్నాము ప్రతి ఉదయం ప్రతి వార్డులో మీరు చేసే ఇన్స్పెక్షన్స్ వల్ల మన సిబ్బంది ఇంకా ఆక్టివ్ గా పనిచేస్తున్నారు మీరు వచ్చిన తర్వాత జరుగుతున్న అభివృద్ధి ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాము మరొకసారి మా 14త్ వార్డు అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్

# గో హత్యలు చేస్తే సహించేది లేదు

**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** శుక్రవారం జమ్మికుంట ఎంఆర్ఓ కి వినతి పత్రం ఇచ్చిన జమ్మికుంట గోరక్ష ప్రముఖ్ దేవులపల్లి నవీన్ అనంతరం నవీన్ మాట్లాడుతూ ఇటీవలజరిగిన గో సంఘటన విషయం పై గో మాతల ను కొంత మంది ఎంఐఎం గుండాలు గోవులని తరలిస్తుంటే వాటికి అడ్డుకున్న గోరక్ష కార్యకర్తల పై జరిగిన దాడి విషయం పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అలాగే గోశాలలను ఏర్పాటు చేయాలని మన భారతీయ సంస్కృతిలో గోవును పవిత్రమైన జంతువుగా భావించి, “గోమాత”గా పూజిస్తారు. ఇటీవలి కాలంలో రాష్ట్రవ్యాప్తంగా గోహత్యలు పెరుగుతున్నాయి. ఇది మానవతా విలువలకు, సాంప్రదాయాలకు, మరియు జంతు సంరక్షణ చట్టాలకు విరుద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, జిల్లా స్థాయి అధికారులు తగిన చర్యలు తీసుకొని, ఇలా గో హత్యలు చేసే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని గోమాంస రవాణా, విక్రయం, హత్యలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు నియమించాలని , గోశాలలు ఏర్పాటుచేసి గోశాలలకు తగిన ఆహారం, నీటి సదుపాయం కల్పించి, సక్రమంగా నడిచేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు గోహంతు కులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభు, శ్రీనివాస్, అరవింద్, హరీష్, అంజి తదితరులు పాల్గొన్నారు



# శ్రీ వర్షిత ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే....





కౌశిక్ రెడ్డి

మృతురాల కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

పాఠశాల ప్రిన్సిపల్ సస్పెండ్ చేయాలి

చాతగాని ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి

మృతురాలి కుటుంబానికి కౌశిక్ రెడ్డి 50వేల ఆర్థిక సాయం

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** గురుకులం రెసిడెన్షియల్ పాఠశాల హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో చదువుతున్న శ్రీ వర్షిత ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం హుజురాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఆత్మహత్యకు పాల్పడిన చిన్నారికి న్యాయం చేయాలంటూ వర్షిత మృతదేహంతో అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నాలో భాగంగా ఆయన మాట్లాడారు. హుజురాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన తిరుపతి కూతురు శ్రీ వర్షిత ప్రిన్సిపల్ వేధింపులు భరించలేక మరణించింది అని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ తన ఆధీనంలో పెట్టుకొని పేద విద్యార్థులకు న్యాయం చేయాల్సింది పోయి వారి ఆత్మహత్యలకు కారణం అవుతున్నారని ఆరోపించారు. కెసిఆర్ హయాంలో విద్యార్థులు అన్ని రకాల వసతులతో పాటు రక్షణతో కూడిన విద్యను అందించారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలతో మొదలుకొని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఎలుకలు, కుక్కలు కోతులు కరిచిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనతోనే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వర్షిత ఆత్మహత్యకు కారణమైన ప్రిన్సిపాల్ ను విధుల నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అసమర్ధ పాలనకు విద్యార్థుల జీవితాలు బలవుతున్నాయని అన్నారు. అనంతరం మృతురాలు వర్షిత కుటుంబానికి 50వేల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్యే వెంట మృతురాలి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్న.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ట్రావెల్స్ యాజమాన్యాలు

ప్రమాదాలు జరిగినప్పుడే హడావుడి, తరువాత షరా మామూలే

పాలెం ప్రమాదం తరువాత నేర్చుకున్నది , చేసింది ఏంటి?

ప్రభుత్వాల మద్దతుతోనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ట్రావెల్స్

ఇప్పటికైనా ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలి

పినపాక ప్రభాకర్, రాష్ట్ర కన్వీనర్ కార్మిక సంక్షేమ సంఘం తెలంగాణ

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** ఉమ్మడి ఆంధ్రపరేశ్ రాష్ట్రంలో 2013 సంవత్సరం అక్టోబర్ 30 వ తేదీన దాదాపు 60 మంది ప్రయాణికులతో జబ్బర్ ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ వోల్వో బస్సు బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా, తెల్లవారు జామున 5గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా పాలెం వద్దకు రాగానే కారును ఓవర్ టేక్ చేయబోయి కల్వర్టును ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో సుమారు 45 మంది ప్రయాణికులు సజీవ దహనం కాగా మరి కొంత మంది తీవ్ర గాయాలపాలై ప్రాణాలతో బయటపడ్డారు. అప్పుడు జరిగిన ఈ దారుణ ప్రమాదం భారతదేశంలో అత్యంత ఘాతకమైన బస్సు దుఘటన లలో ఒకటిగా చరిత్రలో నిలిచింది. కాగా సరిగ్గా ఆ ప్రమాదం జరిగిన 12 ఏళ్ల తర్వాత అదే అక్టోబర్ నెల్లో మరోసారి బస్సు ప్రమాదం జరగడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఆనాడు జరిగిన బస్సు ప్రమాద ఘటనపై విచారణ జరిపిన ప్రత్యేక విచారణాధికారి, మాజీ డీజీపీ, ప్రస్తుత బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్ తన విచారణలో రోడ్ డిజైన్ తో పాటు బస్ డిజైన్ లో లోపాల వల్లే పాలెం ప్రమాదం జరిగిందని తెలిపారు. మరి ఆనాడు బయట పడ్డ లోపాల్ని సరిదిద్దయంలో ప్రభుత్వాలు ఎందుకు విఫలమైనాయి అనేది అర్థం కాని ప్రశ్నగానే మిగిలిపోయింది.. ప్రమాదాలు జరిగినప్పుడే హడావుడి చేసి పత్రికా ప్రకటనలు చేసి చనిపోయిన వారికి నష్ట పరిహారం అందించి విచారణ పేరుతో కాకయాపన చేసి చేతులు దులుపుకోవడం తప్ప ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ట్రావెల్స్ యాజమాన్యాల పై ఎందుకు కట్టిన చర్యలు తీసుకోవడం లేదు అని యాజమాన్యాలకు ప్రభుత్వాలు కొమ్ము కాస్తున్నాయి అంటూ మండిపడ్డారు.. ప్రవైట్ బస్ లపై ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం లేని బస్ యాజమాన్యాల పై హత్యా నేరం కింద కేసులు నమోదు చేయాలి. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో పాలెం బస్ ప్రమాద విచారణా అధికారిగా ఉన్న కృష్ణ ప్రసాద్ నేడు పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నందున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ ప్రవైట్ ట్రావెల్స్ ప్రమాదాలపై సరైన విధంగా వత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత తీసుకోవాలి...



## జర్నలిస్టు మారగోని సిద్దయ్య గౌడ్ ను పరామర్శించిన కల్లుగీత కార్మిక సంఘం నేతలు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ ఈ నెల 19న ఉదయం 9:40 నిమిషాల సమయంలో బచ్చన్నపేట మండలం ఆలింపూర్ గ్రామ బస్టాండ్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది వారి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ జర్నలిస్టు, నవ తెలంగాణ - జనగామ కలెక్టరేట్ విలేఖరి మారగోని సిద్దయ్య గౌడ్ ను శుక్రవారం రోజున కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య గౌడ్ కలిసి ప్రమాద ఘటన వివరాలు తెలుసుకొని పరామర్శించారు. వృత్తి నిర్వహణలో భాగంగా జనగామ నుండి చేర్యాలకు వెళుతున్న సమయంలో కుక్క అకస్మాత్తుగా రోడ్డుకు అడ్డంగా రావడంతో జరిగిన ఈప్రమాదంలో సిద్దయ్య గౌడ్ కు పక్కటెముకలు విరిగినాయి అలాగే చేతులకు కాళ్లకు గాయాలైనాయి. కనీసం రెండు నెలలు రెస్ట్ తీసుకోవాలని డాక్టర్లు సూచించారని తెలిపారు ఈసందర్భంగా బూడిద గోపి మాట్లాడుతు సిద్ధన్న త్వరగా కోలుకొని ప్రజారంగంలోకి రావాలని వారి సేవలు పత్రికా రంగానికి ప్రజా ఉద్యమాలకు అత్యంత అవసరం ఉన్నదని అన్నారు

## ఆస్య ఫౌండేషన్ జనగామ వారి ఆధ్వర్యంలో జనగామ సెయింట్ పాల్స్ హైస్కూల్లో 26 న మెగా రక్తదాన శిబిరం కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ: ఈ నెల 26న రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు జనగామ ఆస్య ఫౌండేషన్ నిర్వాహకులు ప్రకటించారు. జనగామ పట్టణంలోని సెయింట్ పాల్స్ హైస్కూల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ క్యాంపు ఉంటుందని తెలిపారు. ఉత్సాహవంతులైన యువకులు రక్తదానం చేసేందుకు ముందుకురావాలని వారు కోరారు. ఆపదలో ఉన్న వారికోసం సేకరించిన రక్తాన్ని వినియోగిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9849298108 నంబర్ను సంప్రదించాలని ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు ఎండీ.మోయిన్ సూచించారు.

## కర్నూలులో ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనపై..

ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు జరిగిన ఘోర అగ్ని ప్రమాదం పట్ల బీఆర్ఎస్ నేత, మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులో ప్రయాణిస్తున్న ఇరవై మంది సజీవ దహనమై ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కర్నూలులో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని నవీన్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ‘హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురై 20 మందికి పైగా దుర్మరణం చెందటం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను.’ అని ప్రకటన విడుదల చేశారు. ప్రమాదంలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని చెప్పారు..

## షాద్ నగర్ టీఎన్జీవో ప్రచార కార్యదర్శి పోలె శ్రీహరి మాతృమూర్తికీ నివాళులు అర్పించిన..

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ స్టేట్ కౌన్సిల్ ఖాజాపాషా (కేపీ )..



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** ఫరూఖ్ నగర్ మండలం లోని బూర్గుల గ్రామానికి చెందిన షాద్ నగర్ టీఎన్జీవో కార్యదర్శి పోలె శ్రీహరి గారి తల్లి పోలె సాయమ్మ శుక్రవారం ఉదయం మృతి చెందారు.. ఈ సందర్భంగా ఆమె మరణ వార్త తెలుసుకున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ స్టేట్ కౌన్సిల్ ఖాజాపాషా (కేపీ ) గారు గ్రామానికి చేరుకొని పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుమారుడు శ్రీహరిని ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించి , కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు..

# కర్నూలు బస్సు ప్రమాదంపై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిగ్భ్రాంతి

**మృతులకు షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ తీవ్ర సంతాపం**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపిందనీ కర్నూలు బస్సు ప్రమాదంపై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారికి ప్రభుత్వం తరఫున నియోజకవర్గ ప్రజల తరఫున దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతులకు సంతాపం తెలియజేశారు. ఈ ప్రమాదంపై ఎమ్మెల్యే శంకర్ స్పందిస్తూ మృతి చెందిన వారికి సంతాపం ప్రకటించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు జరిగిన ఘోర అగ్ని ప్రమాదం పట్ల ఆవేదన చెందుతూ ఇది బాధాకరమని అన్నారు. బస్సులో ప్రయాణిస్తున్న ఇరవై మంది సజీవ దహనమై ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర విషాదకరమని అన్నారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన వారి కుటుంబాలకు ఎమ్మెల్యే శంకర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదేవిధంగా ట్రావెల్స్ యాజమాన్యం కూడా ప్రయాణికుల సురక్షితం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం దీనిపై ప్రత్యేక నిఘా పెట్టిందని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే విధంగా రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తదితరులు ట్రావెల్స్ రంగంలో ప్రమాదాలు సంభవించకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి సూచిస్తున్నారని పేర్కొన్నారు. కాగా.. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు ఈరోజు (శుక్రవారం) తెల్లవారుజామున అగ్ని ప్రమాదానికి గురైంది. బస్సును వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ బైక్ ఢీకొట్టడంతో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అవి అంతకంతకూ పెరిగి బస్సు మొత్తం వ్యాపించాయి. ఈ ప్రమాదంలో బస్సులోనే పలువురు ప్రయాణికులు సజీవదహనం అయ్యారు. మరికొందరు మంటలను చూసిన వెంటనే అద్దాలను పగులగొట్టి బయటకు దూకి ప్రాణాలను దక్కించుకున్నారు. బైకు బస్సు కిందకు వెళ్లి డీజిల్ ట్యాంక్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో బస్సు పూర్తిగా



దగ్ధమైంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అధికారులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు..

# దీనులను కాపాడేందుకే ప్రభుత్వాలు ఉండాలి

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**షాద్ నగర్ లో సదరం కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**షాద్ నగర్ లో ఇక వికలాంగులకు డిసేబిలిటీ ఐడీ కార్డుల జారీ**

**ఎమ్మెల్యే శంకర్ కృషిని అభినందిస్తూ భారీ సన్మానం**

**వికలాంగులకు ఏ కష్టం వచ్చినా వెంటనే ఆదుకుంటానని హామీ**

**నా రాజకీయ జీవితంలో దీనిని ఇప్పటికీ మర్చిపోను**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** విధి వంచితులను, దీనులను కాపాడేందుకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందని అందుకే వారి కష్టాన్ని గుర్తించి వారు పడుతున్న ఇబ్బందులకు పరిష్కార మార్గాన్ని అన్వేషించి వికలాంగుల గుర్తింపు కార్డు కోసం సదరం విభాగాన్ని తన నియోజకవర్గంలో ఏర్పాటు చేసుకోవడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సదరం (యుడిఐడి) శిబిరాన్ని శుక్రవారం ఎమ్మెల్యే అధికారుల సమక్షంలో గొప్పగా ప్రారంభించారు. సదరం కార్యాలయం శాశ్వతంగా ఇక్కడే ఏర్పాటు చేయడం తన రాజకీయ జీవితంలో మర్చిపోలేని అనుభూతి అని ఎమ్మెల్యే అన్నారు. మనిషిలో అన్ని అవయవాలు ఉన్న వ్యక్తికి సాయం చేయడం వేరు అవయవలోపం ఉన్నవారికి దివ్యాంగులను సాయం చేయడం వేరని వీరికి సాయం చేస్తే ఆ భగవంతుడికి నేరుగా సాయం చేసినట్లేనని మానవసేవే మాధవసేవ అని శంకర్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ నగరంలో తప్ప ఈ సేవలు ఎక్కడ లభించవని ఇప్పుడు ఈ ప్రాంత ప్రజల కోసం సదరం క్యాంపు ఇక్కడే ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, అదేవిధంగా రంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత, సెర్ప్ అధికారి దివ్య, స్థానిక వైద్యశాఖ అధికారులకు అందరికీ ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. వికలాంగులు తమ వికలాంగుల సర్టిఫికెట్ల గుర్తింపు కోసం ఎంతో విఆర్ ప్రయాసలకు ఓర్చి హైదరాబాద్ వెళ్లి ఆర్థికంగా నష్టపోయే వారిని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని అన్నారు.

**గత ప్రభుత్వ తీరుపై విమర్శలు**

గత బిఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శలు గుప్పించారు. పట్టణంలో ఆసుపత్రి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయకుండా పేరుకే గొప్పలు చెప్పుకొని పోయారని ఆ తర్వాత కాంట్రాక్టర్ కు చిల్లి గవ్వ ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎంతో కష్టపడి వాటిని నిధులు సమకూర్చి ఆసుపత్రికి పూర్తి చేశామని ఎమ్మెల్యే అన్నారు. గొప్పలు చెప్పుకున్న సత్య హరిశ్చంద్రులు, మహనీయులు కొందరు వారి స్వార్థం కోసం ఆలోచించారే తప్ప ఆసుపత్రి నిర్మాణం కోసం గత పాలకులు చేసింది ఏమీ లేదని ఎమ్మెల్యే విమర్శించారు.

**ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి..**

వికలాంగుల కోసం డిసేబిలిటీ గుర్తింపు కార్డు కావాలనుకున్నవారు ఆన్లైన్లో తమ పేరు పూర్తి చిరునామాతో దరఖాస్తు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె హాజరై మాట్లాడారు. సదరం క్యాంపులను అవసరమైన మేరకు వికలాంగులకు అందుబాటులో సేవలు ఉండే విధంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని, ఇక వికలాంగులకు ఇలాంటి అవస్థలు గుర్తింపు కోసం ఉండవని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన కృషి గొప్పదని రాష్ట్రస్థాయిలోనే ఇక్కడ ఏర్పాటు చేయడం ఆయన పట్టుదలకు శ్రమకు నిదర్శనమని శ్రీలత కొనియాడారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగానే వాటిని పరిశీలించి షాద్ నగర్ సెంటర్ కు స్లాట్ బుక్ అవుతుందని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఇక్కడే గుర్తింపు కార్డులు జారీ జరుగుతుందని అన్నారు.

**ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు**

నియోజకవర్గంలోని వికలాంగులకు ప్రత్యేకంగా సదర్ క్యాంపులు ఏర్పాటు చేసే విధంగా కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వైద్య ఆరోగ్యశాఖ తరపున డిప్యూటీ వైద్యశాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి అభినందనలు తెలిపారు. ఇంత తొందరగా ఈ సదరం క్యాంపును ఇక్కడ ఏర్పాటు చేసి వికలాంగులకు అందుబాటులో ఉంచడంతో ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ తరపున కూడా తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆమె అన్నారు.

**మా ఎమ్మెల్యే చేతలమనిషి**

మా ఎమ్మెల్యే శంకర్ చేతల మనిషి అని ప్రజలకు అవసరాలకు అనుగుణంగా పాలన అందించడంలో సిద్ధహస్తులని షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ కొనియాడారు. సభలో ఎమ్మెల్యే కృషి పట్ల ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వికలాంగుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎవరు అడగకపోయినా ఆయన సొంతంగా నిర్ణయం తీసుకొని ప్రభుత్వంతో మాట్లాడి ఎంతో మొండిపట్టుగా వ్యవహరించి ఈరోజు సదరం క్యాంపు శాశ్వతంగా ఇక్కడ ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని అభినందించారు. ప్రజాసేవకు పూర్తిగా అంకితమైన నాయకుల్లో వీర్లపల్లి శంకర్ అగ్ర గన్యులని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీలత తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీలత, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సదరం ఇంచార్జ్ డాక్టర్ విష్ణువర్ధన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నేత కృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, గంద్రతి బాలరాజు గౌడ్, వెలుగు ఏపీఎం భగవంతు, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మహిళా సమాఖ్య నాయకురాలు అరుంధతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రఘునాయక్, మొహమ్మద్ ఇబ్రహీం, ముబారక్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, శ్రీను నాయక్, లింగారెడ్డి గూడ అశోక్, సయ్యద్ ఖదీర్ , నందిగామ శంకర్ తదితరులు పాల్గొన్నారు..

## గన్స్ ఉపయోగించిన వారిపై చర్యలేవి

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**డెక్కన్ సిమెంట్ డబ్బుల వసూల వ్యవహారంలో గన్స్ ఉపయోగించిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**బీఆర్ఎస్ పార్టీ తరపున జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలు**

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**


**మాజీ బిసి కమిషన్ మెంబెర్ కుషోర్ గౌడ్, నగేష్ ముదిరాజ్**




**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** డెక్కన్ సిమెంట్ డబ్బుల వసూల వ్యవహారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడు రోహిన్ రెడ్డి మరియు కొండా సురేఖ ఓఎస్డి సుమంత్ ల మధ్య చెలరేగిన డెక్కన్ సెమెంట్ వారి నుండి డబ్బులు వసూళ్ళ పంపిణి విషయంలో గన్స్ ఉపయోగించారనే వివాద అంశంపై బీఆర్ఎస్ పార్టీ తరపున గన్ను ఉపయోగించిన రోహిన్ రెడ్డి మరియు కొండా సురేఖ ఓఎస్డి సుమంతులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారు. ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,బిసి కమిషన్ మెంబర్ కిషోర్ గౌడ్,నాగేష్ ముదిరాజ్.ఈ సందర్భంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు అనంతరం వారు మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో అన్ని రంగాలు కలకలలాడాయని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రంగాలను అస్తవ్యస్తం చేసి గన్స్ తో బెదిరింపులు చేస్తూ వసూలకు పాల్పడుతు పారిశ్రామికవేత్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రాష్ట్రాన్ని మరో బీహార్ లా తయారు చేసేపనిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిమాగ్నమై ఉన్నటున్నారని ఆరోపించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్టానికి, హైదరాబాద్ నగరానికి కేసీఆర్ కేటీఆర్ గారు అనేక రకాల పరిశ్రమలు తెచ్చి అభివృద్ధి చేస్తే.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కొత్త పరిశ్రమలు తేపోగా ఉన్న పరిశ్రమల యాజమాన్యాల వద్ద కాంగ్రెస్ నాయకులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో కాంగ్రెస్కు బుద్ధి చెప్పే రోజులు రానున్నాయని అన్నారు.


## భార్యను గొడ్డలితో నరికి చంపిన భర్త

**సామాన్యుడు అస్త్రం వైరా :** ఏన్కూర్ మండలం కాలనీ నాచారం గ్రామంలో అక్రమ సంబంధం అనుమానం నెపంతో భార్యను భర్త గొడ్డలితో నరికి చంపిన సంఘటన ఏనుకూరు మండలంలో చోటు చేసుకుంది .ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం కాలనీ నాచారం గ్రామానికి చెందిన తాటి రామారావు, తాటి గోవర్ధన గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. గత కొంతకాలంగా భార్య తాటి గోవర్ధన(32) అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకున్న విషయం తెలిసింది . దీంతో భర్త తాటి రామారావు స్థానిక పెద్దమనుషుల సమక్షంలో ఎన్నిసార్లు చెప్పినా భార్య వినకుండా అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తుండగా భార్యలో మార్పు రాకపోవడంతో, విసుకు చెంది, శుక్రవారం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో భర్త తాటి రామారావు తన భార్యను గొడ్డలితో నరికి చంపాడు అనంతరం హత్యకు ఉపయోగించిన గొడ్డలి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్కు చేరుకొని లొంగిపోయాడు . మృతురాలికి ముగ్గురు సంతానం ఉన్నారు. సంఘటనా స్థలానికి వి యం బంజర సీఐ, ముత్తిలింగం, ఏన్కూర్ ఎస్సై సంధ్య చేరుకొని కేసు నమోదు చేశారు .





## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మికతనికి చేసిన జిల్లా వైద్యాధికారి



**సామాన్యుడి అస్త్రం వైరా :** ఏన్కూరు మండలం డాక్టర్ కళావతి బై ఏన్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ చేశారు దీనిలో భాగంగా ఆసుపత్రిలోని వైద్య సేవలను గురించి అడిగి సమాచారంను తెలుసుకున్నారు రికార్డులను పరిశీలన కాన్పుల రిజిస్టర్ ల్యాబ్ రికార్డులను ఫార్మసీ రికార్డులను తనిఖీ చేశారు ఏ న్ సి రిజిస్ట్రేషన్ ను 100% పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు డ్యూటీ విషయంలో సమయపాలన ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలని సూచనలు చేయడం జరిగింది

## బంగారు పథకం తోలేం శ్రీతేజ ను అభినందించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**23వ ఫెడరేషన్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025 ఉత్తరప్రదేశ్ లో (బంగారు పథకం)**

**40వ జూనియర్ జాతీయ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో ఒడిశా, భువనేశ్వర్ లో (బంగారు పథకం) అక్టోబర్, 2025 లో సాధించిన తోలేం శ్రీతేజ**

**అభినందించిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కరకగూడెం మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన తోలెం వెంకటేశ్వర్లు, మల్లీశ్వరి దంపతుల కుమార్తె శ్రీతేజ 23వ ఫెడరేషన్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025 ఉత్తరప్రదేశ్ లో (బంగారు పథకం) మరియు 40వ జూనియర్ జాతీయ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్, ఒడిశా, భువనేశ్వర్ లో (బంగారు పథకం) అక్టోబర్ లో బంగారు పథకాలు సాధించిన తోలెం శ్రీతేజను అభినందించి శాలువాతో సత్కరించిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వరు ్లు. గతంలో కూడా 19వ జాతీయ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2024, చత్తీస్గఢ్, బిలాస్పూర్ (కాంస్య పథకం ) మరియు 35వ సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ (బంగారు పథకం) గుంటూరు, ఆంధ్రప్రదేశ్ మరియు 39వ జూనియర్ జాతీయ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2024 ఒడిశా, భువనేశ్వర్ రజత పథకలు సాధించిన శ్రీతేజ రాబోయే రోజుల్లో రాష్ట్రం తరపున ఫెడరేషన్ అథ్లెటిక్స్ లో మంచిగా రాణించి మరెన్నో ఉన్నత శిఖరాలను అధిగమించాలని కోరుతూ శ్రీతేజకు శుభాకాంక్షలు తెలిపారు. ఆటలు ఆడటం వలన మానసిక వికాసం అభివృద్ధి చెంది పిల్లలు ఆనందంతో ఉండుటకు అలవాటు పడతారు. భౌతికంగా కూడా ఎదగడం జ్ఞాపకశక్తిని పెంపొందిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల అధ్యక్షుడు ఇక్బాల్ హుస్సేన్, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పడకేసిన పారిశుధ్యం అస్తవ్యస్తంగా డ్రైనేజీలు



**సామాన్యుడు అస్త్రం వైరా :** మండల కేంద్రమైన ఏన్కూరులో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో చినుకు పడడంతో మురుగునీరు అంతా రోడ్డుపై ప్రవహించి వాహనదారులకు ప్రయాణికులకు తీవ్ర ఇక్కట్లు ఏర్పడుతున్నాయి. మండల కేంద్రంలోని డ్రైనేజీలన్ని పూడిపోయి దుర్గంధం వెల్ల జల్లుతున్నాయి తున్నాయి. పారిశుద్ధ్యం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పొడి చెత్త తడి చెత్తను వేరు చేసే ట్రాక్టర్ల లో వేయాలని ప్రచారం చేస్తున్నప్పటికీ కొన్ని కొన్ని వీధులకు ఆ ట్రాక్టర్ పోకపోవడంతో చేసేది ఏమీ లేక సైడ్ డ్రైన్ లలో వేస్తున్నారు. అయినా సిబ్బంది మాత్రం నిమ్మకు నేరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు అనటానికి పైచిత్రాలే నిదర్శనం. ఇలా మురుగునీరు నిలవడం వల్ల అనేక రోగాలన బారిన పడి ప్రజలు అనారోగ్యానికి గురికాకముందే సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు వాపోతున్నారు.

# ఏన్కూర్ జెడ్పీటిసి బరిలో వక్కంతుల నాగార్జున




**సామాన్యుడు అస్త్రం వైరా :** ఏన్కూరు మండలం నాచారం గ్రామానికి చెందిన వక్కంతుల నాగార్జున కాంగ్రెస్ పార్టీలో నాయకుడిగా మండలం లోని అన్ని గ్రామాల ప్రజలతో సంబంధం కలిగి ఉన్న నాయకుడిగా గుర్తింపు ఉంది. తన తండ్రి అయిన వక్కంతుల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ తరపున పేదలకు అండగా నిలబడి, మంచి పేరును సంపాదించారు. మొదటినుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వక్కంతుల కుటుంబం. ఒక పర్యాయం నాచారం దేవస్థానం చైర్మన్ గా సేవలను అందించారు. అతని ఆశయాలను ముందుకు నడిపిస్తూ వక్కంతుల నాగార్జున ప్రజల పక్షాన అండగా నిలబడ్డాడు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని పలు పనులను ప్రజల సౌకర్యం కొరకు తన సొంత ఖర్చులతో పరిష్కరించారు. నాచారం గ్రామ యువతను ఉత్సాహపరిచి వారి ఆర్థిక సహాయంతో హెల్పింగ్ హాండ్స్ అనే సంస్థ ద్వారా పల్లె దవాఖానాకు, పాఠశాలలకు పలు రకాలైన సామాగ్రిని సమ కూర్చారు. ఈ కార్యక్రమం ద్వారా పలు గ్రామాలకు నాచారం యువకులు ఆదర్శంగా నిలిచేలా చేశాడు. ప్రజల శ్రేయస్సే పరమావధిగా భావించి నాయకులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో కూడా చురుకుగా పనిచేసి సీనియర్ నాయకుల జాబితాలో చేరాడు. గడచిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను సంఘటితపరిచి పార్టీ గెలుపు కోసం శ్రమించాడు. రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరికి ప్రధాన అనుచరుడిగా, అలాగే వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో మంచి సంబంధాలను కొనసాగిస్తు గుర్తింపు తెచ్చుకున్నాడు. గత ప్రభుత్వ అధికారంలో కొంతమంది పార్టీలు మారి పదవులు అనుభవించిన కాంగ్రెస్ పార్టీ కోసం స్థిరంగా నిలబడ్డాడు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, పార్టీలు మారి వలసలు వచ్చినవారికే పదవులు దక్కుతున్నాయని ప్రజలు గుసగుసలాడుతున్నారు. అన్ని వర్గాల కులాలు, మతాల వారితో సత్సంబంధాలు కలిగి ఉండి చిన్న పెద్ద అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి వక్కంతుల నాగార్జున. ప్రజల కోసం, పార్టీ కోసం నిర్విరామంగా శ్రమించిన వక్కంతుల నాగార్జున లాంటి యువ నాయకులకు పదవులు వరించాలనేది ప్రజల ఆకాంక్ష. జెడ్పీటీసీ గా అధిష్టానం అవకాశం ఇస్తే ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి ప్రజా క్షేత్రంలో ప్రజా సేవ చేసుకునే భాగ్యం కలుగుతుందని అన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో గల ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు 26 మంది లబ్ధిదారులకు 11లక్షల 36 వేల రూపాయల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే గుర్తు చేశారు. సీఎం సహాయ నిధి ద్వారా పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతుందని అన్నారు. ఆపదల్లో సీఎం సహాయ నీది ఆపద్బాంధవునిల ఆదుకుంటుంది అని తెలిపారు. మానవత దృక్పథంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం మంజూరు చేస్తూనట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈ సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుంది అని ఈ సందర్భంగా తెలిపారు. మధ్యవర్తులు లేకుండా నేరుగా మణుగూరు మండల కేంద్రంలో గల ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ సహాయ నిధ కోసం నేరుగా దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, మాజీ సర్పంచ్ తాటి బిక్షం, మైనారిటీ అధ్యక్షుడు రహీం పాషా, అశ్వాపురం మండల నాయకులు ఓరుగంటి రమేష్ బాబు, విజయ్, మండల ముఖ్య నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## బాపనమ్మ మరియు తనకు పుట్టిన బిడ్డ మృతి కి కారుకులైన రంపచోడవరం ఏరియా ఆసుపత్రి డాక్టర్లపై క్రిమినల్ కేసులు వేయాలి.

లిఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన,ఐటీడిఏ ప్రాజెక్టు అధికారికి వినతి






**సామాన్యుడి అస్త్రం రంపచోడవరం.** శుక్రవారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ మరియు కోటం బాపనమ్మ ఏ కోసు బాపనమ్మ బంధువుల ఆధ్వర్యంలో రంపచోడవరం ఐటీడీఏ నందు శాంతియుత నిరసన తెలియజేసి మాతా శిశు మరణాలకు కారుకులైన రంపచోడవరం ఏరియా ఆసుపత్రి డాక్టర్లపై క్రిమినల్ కేసులు వేయాలని సరైన పరివేక్షణ చేయని వైద్య అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రాజెక్టు అధికారి వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్(274/16) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ రంపచోడవరం ఏరియా ఆసుపత్రి నరకానికి ద్వారంగా మారిపోయిందని మనసులు ప్రాణాలు కాపాడలేని హాస్పటల్ ఉంటే ఏంటి లేకపోతే ఏంటని ఆయన మండిపడ్డారు. బాపనమ్మ మరియు తన బిడ్డ మృతి చెందటానికి ముమ్మాటికి ఏరియా ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం, తప్పిదం, చేతగానితనమే అని ఆయన విమర్శించారు. ప్రభుత్వా ఆస్పత్రులపై సరైన దృష్టి పెట్టకపోవడం వలన అధికారులు వైద్యులచే సరిగ్గా పనులు చేయించ లేక పోతున్నారని, ఉన్నతాధికారులు నిర్లక్ష్యం కారణంగా వైద్యులు తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని బాపనమ్మ మరియు తన బిడ్డది ఏరియా ఆసుపత్రి డాక్టర్లు చేసిన హత్యగా ఆయన అభివర్ణించారు. సరైన డెలివరీ కూడా చేయలేని డాక్టర్ చదువులు ఎందుకని ఆయన మండిపడ్డారు. ఎప్పుడో ఒకసారి మాతా శిశు మరణాలు జరిగితే ఏదో కారణం అయి ఉండొచ్చు కానీ ఈ 2025 సంవత్సరంలో ప్రస్తుతము వరకు వరస మరణాలు సంభవించాయని గతంలో కూడా ఇదే మాదిరిగా ఎన్నో మాతా శిశు మరణాలు జరిగాయని, అప్పుడు కూడా ఐటిడిఏ అధికారులు,జిల్లా కలెక్టర్ సరైన చర్యలు తీసుకోలేదని ఉన్నతాధికారులు ఒక సంఘటన జరిగిన వెంటనే సంబంధిత వైద్యులపై గాని వైద్యాధికారులు పై గాని కఠిన చర్యలు తీసుకుంటే ఆదివాసులకు ఇటువంటి గతి పట్టి ఉండేది కాదని రంపచోడవరం ఏరియా ఆసుపత్రి వైద్యులపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేసే వరకు తమ ఉద్యమాన్ని ఆపబోయేది లేదని ఆయన హెచ్చరించారు. ఆదివాసి రిజర్వేషన్ తో గెలిచిన ఎమ్మెల్యే మాత్రం ఇన్ని వరుసమరణాలు జరుగుతున్న మసిపూసి మారేడు కాయ చేస్తూ జనాల్ని మభ్యపెడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని డబ్బాలు కొట్టుకోవటం సరిపోతుందని ఆదివాసులు మృతి చెందుతుంటే కనీసం కుటుంబాలను పరామర్శించి ఓదార్పు నిచ్చే మనసు కూడా లేకపోవడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. అదే నాన్ ట్రైబల్స్ కు కాలు విరిగిన, కడుపు నొప్పి వచ్చిన వెంటనే వాళ్ళ ఇల్లల్లోకి చేరుకొని ఓదార్పులిస్తూ ప్రకటన చేసే ఎమ్మెల్యే కి ఆదివాసులు మరణాలు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఇటువంటి ప్రజాప్రతినిధుల వల్లనే అధికారులకు, వైద్యులకు కొమ్ములు వస్తున్నాయని ప్రజాప్రతినిధులు సరిగ్గా ఉంటే అధికార వ్యవస్థ సరిగ్గా ఉంటుందని ఆయన అన్నారు. బాపనమ్మ కుటుంబానికి న్యాయం జరిగే వరకు మాతా శిశు మరణాలకు కారుకులైన వారిని శిక్షించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని, గత అధికారులు లాగా హామీలు ఇచ్చి కంటి తుడుపు చర్యలతోటి ట్రాన్స్ఫర్ ల తోటి సరిపెట్టుకుంటే ఇక ఆ తర్వాత జరిగే ఉద్యమాలకు అధికారులు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని కావున డాక్టర్లపై క్రిమినల్ కేసులు వేయాలని సరైన పర్యవేక్షణ చేయని ఉన్నతాధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ ఉపాధ్యక్షురాలు బోరగా ఎర్రమ్మ, డివిజన్ ప్రధాన కార్యదర్శి జోడి ప్రదీప్ కుమార్ దొర, డివిజన్ కోఆర్డినేటర్ పీట ప్రసాద్, కంగాల అబ్బాయి దొర, చోడి ఏడుకొండల రావు దొర, కలుముల ప్రసాద్, కారు అరుణ కుమారి, పొడియం అరుణ కుమారి, దుర్గాదేవి, దేవి శ్రీదేవి, మృతురాలి బంధువులు ప్రజలు పాల్గొన్నారు.

## దుర్గా ఓబి కంపెనీలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు







**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మాదక ద్రవ్యాల సమూల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భాగస్వాములవ్వాలని మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలనకు చైతన్యం పేరుతో నవంబర్ 15 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు అవగాహన కార్యక్రమాలు చేపట్టుతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం దుర్గా ఓబి కంపెనీలో డిఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో "మాదక ద్రవ్యాల నిర్మూలనపై చైతన్యం" అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీలో పనిచేసే కార్మికులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. డిఎస్పీ మాట్లాడుతూ, యువత మత్తుకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వారిలో చైతన్యం నింపేందుకు ఈ కార్యక్రమాలను ప్రారంభించామని పేర్కొన్నారు. జిల్లాలోని గంజాయి హాట్స్పాట్లలో నిత్యం తనిఖీలు కొనసాగుతున్నాయని, మత్తు పదార్థాలు వినియోగించే వారిపై కౌన్సిలింగ్ కార్యక్రమాలు కూడా చేపడుతున్నట్లు తెలిపారు.ఎవరైనా నిషేధిత గంజాయి రవాణా, విక్రయం లేదా వినియోగం చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నగేష్, పోలీసు సిబ్బంది, ఓబి కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోండి

భద్రాద్రి జిల్లా ఐటీసి కోఆర్డినేటర్ వెంకట్రాం



**సామాన్యుడు అస్త్రం వైరా:** జూలూరుపాడులో జరిగిన సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్ వెంకట్ రామ్ మాట్లాడుతూఐటిసి మరియు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాము పురుషులకు బూర్గంపాడు లో ఎలక్ట్రిషన్ మరియు సోలార్ రంగంలో శిక్షణ కల్పిస్తున్నాము మహిళలకు భద్రాచలంలో బ్యూటీ పార్లర్ రంగంలో శిక్షణ కల్పిస్తున్నాము శిక్షణ కాల వ్యవధి 45 రోజులు మాత్రమే 8 9 10 ఇంటర్ ఐటిఐ డిగ్రీ డిప్లమో చదువుకున్న అటువంటి అన్ని కులాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు శిక్షణ సమయంలో ఉచిత హాస్టల్ మరియు భోజనం కూడా కలదు అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ డ్రెస్ మెటీరియల్ షూస్ బాక్స్ కూడా కల్పిస్తున్నాము ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థులు తమ జిరాక్స్ సర్టిఫికెట్తో ఐటిసి ఎంఎస్కే మరియు రథం సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ఎన్ వెంకట్రాం 9177641543 నెంబర్ కి సంప్రదించి తమ యొక్క సీట్లు కన్ఫర్మ్ చేసుకోగలరని మనవి ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ ఎన్ వెంకట్రామ్ ఐ టి సి- భద్రాచలం

## త్రాగునీటి సమస్యల పరిష్కారానికై అమృత్ 2.0

**అమృత్ 2.0 పథకంతో మున్సిపాలిటీల అభివృద్ధి**

**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజ గౌడ్**

**జగిత్యాల :** అమృత్ 2.0 పథకం తెలంగాణ లో నీటి సరఫరా, తోపాటు మురుగునీటి వ్యవస్థలను మెరుగుపరచడానికి ఉద్దేశించిన జాతీయ పథకం అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్ లో జెడి.అశ్విని, డిటిసిపీ.ఏడి.జ్యోతి, సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ సమీక్ష సమీవేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూఅటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్ (ఏఎంఆర్యుటీ) పథకం ద్వారాప్రతి ఇంటికి కుళాయి ద్వారా నిరంతరాయంగా నీటి సరఫరాను అందించాలని, మురుగునీటి శుద్ధి, పారుదల వ్యవస్థలను మెరుగుపర్చి పట్టణ జీవన ప్రమాణాలను పెంపొందించాలనే అమృత్ 2.0 పథకం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సయుక్తంగా అమృత్ 2.0 పథకం ప్రాజెక్ట్ లను నిర్వహిస్తున్నాయిని తెలిపారు.ఈ పథకాన్ని సక్రమంగా వినియోగించుకున్నట్లయితే పచ్చదనం,బహిరంగ ప్రదేశాలను, పార్కులను అభివృద్ధి చెంది పట్టణాల సౌకర్యాల విలువలు పెరుగుతాయాని తెలిపారు.దేశంలోని నగరాలను, పట్టణాలను స్వయం సమృద్ధిగా, నీటి సురక్షిత పట్టణ కేంద్రాలుగా మార్చే దిశగా ఈ పథకం ముందుకు సాగుతుందని తెలిపారు .దాదాపు 500 నగరాల్లో మురుగు నీటిపారుదల, సెప్టెజ్ నిర్వహణ యొక్క సార్వత్రిక కవరేజ్, నీటి వనరుల పునరుజీవనం మరియు పచ్చని ప్రదేశాల అభివృద్ధి వంటి కీలక రంగాలపై దృష్టి సారించగా పట్టణ మౌళిక సదుపాయాలను ఆధునీకరించడం మరియు నీటి భద్రతను పెంచడం అమృత్ 2.0 లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలోగల చెరువులు, నాళాలను సంబంధిత అధికారులను సమన్వ యం చేసుకుంటూ మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.చెరువుల యొక్క ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలను నిత్యం పరిశీలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నాణ్యత తో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు.శుక్రవారం జగిత్యాల జిల్లాలోని కథలాపూర్ మండలం దుంపేట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో మంజూరైన ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు గ్రౌండింగ్ చేసి పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదలైన లబ్ధిదారులకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రుణాలు అందజేసే విధంగా చూడాలని తెలిపారు.ఇండ్ల నిర్మాణాలకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం 400 చదరపు అడుగుల లోపు స్థలం ఉన్నవారు జి ప్లస్ వన్ ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణం చేపట్టే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ప్రజలకు తెలిపాలని అధికారులకు సూచించారు.పనులు సకాలంలో పూర్తిచేసి బిల్లులు త్వరగా పొందాలని లబ్ధిదారులకు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఉచితంగా అందిస్తుందని, రవాణా ఖర్చులు కూలీల ఖర్చులు లబ్ధిదారులే చెల్లించాలని తెలిపారు.జగిత్యాల పట్టణంలో ఇసుక బజార్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని లబ్ధిదారులు వినియోగించుకోవాలని తెలిపారు.



## ప్లాస్టిక్ సర్జరీపై స్పందించిన జాన్వీ

అందం కోసం హీరో, హీరోయిన్లే కాకుండా సాధారణంగా ప్రజలు కూడా పలు ప్రయత్నాలు చేస్తున్నారు. బ్యూటీ పార్లర్స్‌కు వెళ్లడం పలు విధాల ప్రయత్నాలు చేస్తూ అందంగా మారిపోతున్నారు. ఇక హీరోయిన్ల విషయానికొస్తే.. ఇండస్ట్రీలో రాణించేందుకు ఎంతకైనా తెలగించేస్తారు. కొందరు గ్లామన్ డోస్‌తో పాపులారిటీ దక్కించుకుంటే.. మరికొందరు మాత్రం తమ అందంతోనే మంత్రముగ్దులను చేస్తుంటారు. ఇంకా కొందరైతే.. ప్లాస్టిక్ సర్జరీలు చేయించుకుని తమ బాడీలో సరిగ్గా లేని భాగాన్ని సరి చేసుకుంటుంటారు. ఇలా సినిమా ఇండస్ట్రీలో ఎంతోమంది ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నారు. ఇక అతిలోక సుందరి శ్రీదేవి కూతురుగా వచ్చిన జాన్వీ కపూర్ కూడా ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈక్రమంలో.. తాజాగా, జాన్వీ కపూర్ 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' టాక్ షోలో పాల్గొని క్లారిటీ ఇచ్చింది. "నా ప్రతి నిర్ణయం వెనుక మా అమ్మ సలహా ఉంది. ఆమె అనుభవం వల్ల నేను తప్పులు చేయకుండా ఉంటున్నాను. యువతులు సోషల్ మీడియాలో చూసిన దాన్ని బ్లైండ్‌గా ఫాలో అవ్వకూడదు. ఎవరో చేసినట్లు మనం సర్జరీ చేయించుకోవాలని అనుకోవడం ప్రమాదకరం. అందుకే పారదర్శకత చాలా ముఖ్యం. ఎవరో డాక్టర్‌లుగా నటిస్తూ, ఒక నటికి చేసిన సర్జరీల లిస్ట్ చూపిస్తూ వీడియోలు చేస్తారు. అలా నా ఫొటో పెట్టి బఫెలో ప్లాస్టీ చేసుకుందట అని చెప్పారు. అది చూసిన నేను షాక్ అయ్యా. అలాంటి తప్పుడు సమాచారం విని ఎవరైనా యువతి ప్రయత్నించి ఏదైనా తప్పు జరిగితే, అది భయంకరమైన విషయం యువతులు తమ శరీరాన్ని ప్రేమించాలి. మనం మనల్ని అంగీకరించడం సిగ్గు కాదు. సోషల్ మీడియాలో వచ్చే విమర్శలు మన మనసును ప్రభావితం చేయొద్దు.



## సుమ తనయుడి కొత్త సినిమా.. క్రేజీ సాంగ్ వచ్చేసింది

యాంకర్ సుమ తనయుడు రోషన్ హీరోగా వస్తోన్న తాజా చిత్రం 'మోగ్లీ' ఇప్పటికే ఈ మూవీ నుంచి గ్లింప్స్ రిలీజ్ చేయగా ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. బబుల్‌గమ్ మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన రోషన్.. ప్రస్తుతం సందీప్ రాజ్‌తో జతకట్టారు. ఈ చిత్రంలో రోషన్ సరసన సాక్షి మడోల్కర్ హీరోయిన్‌గా కనిపించనుంది. తాజాగా ఈ మూవీ నుంచి లవ్ అండ్ రొమాంటిక్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. సయ్యారే అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఈ పాటకు చంద్రబోస్ లిరిక్స్ అందించగా.. కాల భైరవ, ఐశ్వర్య దరూరి ఆలపించారు. ఈ సినిమాకు కాల భైరవ సంగీతమందిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫారెస్ట్ నేపథ్యంలో సాగే రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో బండి సరోజ్ కుమార్, హర్ష చెముడు కీలక పాత్రలు పోషించారు. కాగా.. మోగ్లీ డిసెంబర్ 12న థియేటర్లలో సందడి చేయనుంది.

### 'జటాధర' లోని జో లాలీ జో సాంగ్ ప్రోమో రిలీజ్

టాలీవుడ్ నటుడు సుధీర్ బాబు తన తదుపరి చిత్రం 'జటాధర' తో ప్రేక్షకులను అలరించడానికి సన్నద్ధమవుతున్నాడు. ఈ సినిమాలో బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హాను ముఖ్యమైన పాత్రలో నటించారు.వెంకట్ కల్యాణ్ మరియు అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించిన ఈ తెలుగు-హిందీ ద్విభాషా చిత్రం పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం తెలుగు మరియు హిందీలో నవంబర్ 7న విడుదల కానుంది. తాజాగా ఇప్పుడు మూవీ మేకర్స్ ఈ సినిమాలోని జో లాలీ జో సాంగ్ ప్రోమోని విడుదల చేసారు. అక్టోబర్ 24న ఈ ఫుల్ లిరికల్ సాంగ్ ని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు ప్రొడక్షన్ హౌస్ సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసింది. ఈ ప్రాజెక్టును ఉమేష్ కెఆర్ బన్సాల్, ప్రెర్నా అరోరా, శివన్ నారంగ్ మరియు నిఖిల్ నంద భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో శిల్ప షిరోద్కర్, రవి కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా ఒక ఫాంటసీ సూపర్‌నేచురల్ థ్రిల్లర్‌గా ప్రచారం చేయబడింది. శివన్ నారంగ్, ప్రేరణ అరోరా, నిఖిల్ నందా మరియు ఉజ్వల్ ఆనంద్ ఈ ప్రాజెక్ట్‌ను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి జీ మ్యూజిక్ కంపెనీ సౌండ్‌ట్రాక్ ఉంది.




# తెలివి తక్కువ నిర్ణయం: టీమిండియా మేనేజ్‌మెంట్‌పై అశూ ఫైర్

ఆస్ట్రేలియాతో రెండో వన్డేలో టీమిండియా ఓటమిపై భారత స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ స్పందించాడు. అడిలైడ్ మ్యాచ్‌లో భారత జట్టు యాజమాన్యం అనుసరించిన వ్యూహాన్ని తప్పుబట్టిన అశూ.. తెలివి తక్కువ నిర్ణయం కారణంగా సిరీస్ కోల్పోయామంటూ ఘాటు విమర్శలు చేశాడు. కాగా మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడేందుకు ఆస్ట్రేలియా వెళ్లింది టీమిండియా. తొలుత వన్డే సిరీస్ మొదలుకాగా పెర్త్‌లో ఏడు వికెట్ల తేడాతో ఓడిన గిల్ సేన.. గురువారం నాటి రెండో వన్డేలో రెండు వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. తద్వారా 0-2తో సిరీస్‌ను ఆసీస్‌కు కోల్పోయింది.

**బెంచ్‌కే పరిమితం**

అయితే, ఈ రెండు వన్డేల్లోనూ చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను బెంచ్‌కే పరిమితం చేసింది టీమిండియా మేనేజ్‌మెంట్. వికెట్ల తీయగల సత్తా ఉన్నా అతడిని తుది జట్టుకు ఎంపిక చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి.

**జంపా అదుర్స్**

ముఖ్యంగా రెండో వన్డేలో ఆసీస్ స్పిన్నర్ ఆడం జంపా నాలుగు వికెట్లతో రాణించి.. భారత బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించడం.. కుల్దీప్ లేనిలోటును మరింత ఎత్తి



చూపింది. ఆతిథ్య జట్టు తమ స్పిన్నర్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటే.. టీమిండియా మాత్రం వ్యూహాత్మక తప్పిదం చేసిందనే విమర్శలు వచ్చాయి.

**వికెట్లు తీసే బౌలర్లు కావాలి**

ఈ నేపథ్యంలో రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడుతూ.. "అడిలైడ్ వన్డేలో టీమిండియా బౌలింగ్ అటాక్ అత్యంత సాధారణంగా అనిపించింది. అసలు వికెట్ తీయాలని ఎవరూ ప్రయత్నించినట్లుగా అనిపించనేలేదు. పరుగులు చేయడం కంటే కూడా వికెట్లు పడగొట్టగలిగే బౌలర్లను ఎంపిక చేసుకోవాలి.

**మంచి కెప్టెన్లు, నాయకులు ఎలా ఆలోచిస్తారంటే**

ఆడం జంపా నాలుగు వికెట్లు ఎలా తీశాడో చూశారా?.. అతడు బంతిని తిప్పేశాడు. ప్రతిసారీ మన డ్రెసింగ్‌రూమ్ దృష్టికోణం గురించే ఆలోచించవద్దు. మంచి కెప్టెన్లు, నాయకులు.. ఎల్లప్పుడూ ప్రత్యర్థి జట్టు ఎలాంటి ప్రణాళికలు రచిస్తుందో ముందే ఊహించి.. అందుకు తగ్గట్లుగా నిర్ణయాలు తీసుకుంటారు. ఈ మ్యాచ్‌లో ఆడిన కూపర్ కన్నోలి ఇది వరకు అసలు కుల్దీప్ యాదవ్‌ను ఎదుర్కొన్నాడా? లేదు కదా!.. మరి మాథ్యూ షార్ట్.. అలెక్స్ క్యారీ కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో ఇబ్బందిపడ్డాడు. మిచెల్ ఓవెన్ కూడా ఇంత వరకు కుల్దీప్‌ను ఎదుర్కొనేలేదు.

**తెలివి తక్కువ నిర్ణయం**

ఆస్ట్రేలియా ప్రస్తుత బ్యాటింగ్ లైనప్‌లో చాలా మందికి కుల్దీప్ బౌలింగ్‌లో ఆడిన అనుభవమే లేదు. కాబట్టి అతడిని ఆడిస్తే.. ప్రత్యర్థి జట్టులోని ప్రతి బ్యాటర్ ఇబ్బంది పడేవాడు. కుల్దీప్‌ను బెంచ్‌కే పరిమితం చేయడం తెలివిగల నిర్ణయం అయితే కానేకాదు" అని అశ్విన్.. కెప్టెన్ శుబ్‌మన్ గిల్, హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌పై విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టాడు.

## ట్రోఫీ కోసం గంటకుపైనే ఎదురుచూశాం.. సెలబ్రేషన్ ఆలోచన అతడిదే..!

ఆసియా కప్ ఫైనల్లో గెలుపొందిన భారత జట్టుకు ఇప్పటికీ ట్రోఫీ అందలేదు. రెండు నెలలు కావొస్తున్నా ఆసియా క్రికెట్ మండలి చీఫ్ మొహ్సిన్ నక్వీ వ్యవహారంతో ట్రోఫీ దుబాయ్‌లోనే ఉండిపోయింది. భారత క్రికెటర్లలో ఎవరో ఒకరు వస్తే.. తాను ఆసియా కప్‌ను ఇస్తానని నక్వీ అంటున్నాడు. అయితే.. అందుకు బీసీసీఐ సుముఖంగా లేదు. ఈ నేపథ్యంలో ఫైనల్లో పాకిస్థాన్‌పై చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన తిలక్ వర్మ మ్యాచ్ అనంతరం ఏం జరిగిందో వివరించాడు. ట్రోఫీ కోసం జట్టు సభ్యులంతా గంటకుపైనే ఎదురుచూశామని, అయినా తమకు ట్రోఫీ ఇవ్వలేదని తిలక్ వెల్లడించాడు. ఆసియా కప్ ఫైనల్ హీరోగా ప్రశంసలు అందుకుంటున్న తిలక్ వర్మ తాజాగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ ఛాంపియన్స్' అనే టీవీ షోలో మాట్లాడాడు. మూడేళ్ల క్రితం నాటి రాబ్డోమయోలిసిస్ సమస్య నుంచి బయటపడిన తీరుతో పాటు ఆసియా కప్ ఫైనల్ గురించి మాట్లాడాడు. తొమ్మిదోసారి ఆసియా ఛాంపియన్‌గా నిలిచిన టీమిండియా ట్రోఫీ లేకుండానే సెలబ్రేట్ చేసుకుంది. యావత్ క్రీడాలోకాన్ని ఆశ్చర్యానికి గురి చేసిన నవంబర్ 28 రోజు గురించి మరింత సమాచారాన్ని సందర్భంగా వెల్లడించాడీ హిట్టర్. తర్వాత ఏం జరిగిందో కూడా వెల్లడించాడు. 'మ్యాచ్ పూర్తయ్యాక ఏసీసీ



చీఫ్ నక్వీ చేతుల మీదుగా ట్రోఫీ, విజేతలకు ఇచ్చే అవార్డులు అందుకోవద్దని నిర్ణయించుకున్నాం. ఇదే విషయాన్ని మేనేజ్‌మెంట్‌కు తెలియజేశాం. దాంతో, నక్వీతో వారు చర్చిస్తున్నారు. ఆ సమయంలో సభ్యులం మైదానంలో ట్రోఫీ కోసం గంటసేపు ఎదురుచూశాం. మీరు టీవీలో చూసే ఉంటారు. నేను.. మరికొందరం గ్రౌండ్‌మీద నడుంవాల్చి మాట్లాడుకుంటున్నాం. అర్ష్‌దీప్ ఇన్‌స్టా రీల్స్ తీస్తూ సందడి చేశాడు. ఏ క్షణంలోనైనా ట్రోఫీ తీసుకునేందుకు రావాలి అనే పిలుపు వస్తుందని అందరం అనుకున్నాం. కానీ, గంట దాటినా ట్రోఫీ మాకు ఇవ్వలేదు. 'ఏమైందబ్బా' అని మైదానం అంతా చూశాం. అప్పటికి ట్రోఫీ అక్కడ లేదు. మనం ఛాంపియన్లం కాబట్టి కప్ లేకుండానే సెలబ్రేట్ చేసుకుందామని అర్ష్‌దీప్ సింగ్ అన్నాడు. అందుకు.. నేను, అభిషేక్ శర్మ.. మరికొందరం ఓకే చెప్పాం. ఇదే విషయాన్ని కెప్టెన్ సూర్యకుమార్‌కు చెబితే అతడూ సరేనన్నాడు. దాంతో.. ట్రోఫీ లేకున్నా ఉన్నట్టు భావించి సెలబ్రేట్ చేసుకున్నాం' అని అని తిలక్ వివరించాడు.

# స్పోర్ట్స్

## ఏడు మ్యాచుల్లో ఒకేఒక ఫిఫ్టీ.. సిడ్నీలో కోహ్లీకి కఠిన పరీక్ష..!



వన్డేల్లో రన్ మెషీన్‌గా పేరొందిన విరాట్ కోహ్లీ తనకెంతో ఇష్టమైన ఆస్ట్రేలియా పర్యటనలో మాత్రం నిరాశపరుస్తున్నాడు. యాభై ఓవర్ల ఫార్మాట్లో 'ఛేజ్ మాస్టర్'గా ఓ వెలుగు వెలిగిన అతడు.. ఇప్పుడు ఖాతా తెరిచేందుకు అపసోపాలు పడుతున్నాడు. పెర్త్, అడిలైడ్‌లో సున్నాకే ఔటైన విరాట్.. వీడ్కోలు వార్తలకు ఆజ్యం పోస్తున్నాడు. అయితే.. వెటరన్ ప్లేయర్ అయిన కోహ్లీ కుదురుకున్నాడంటే దంచేస్తాడని, కాస్త టైమ్ తీసుకుంటే సిడ్నీ వన్డేలో విశ్వరూపం చూపిస్తాడని విశ్లేషకులు అంటున్నారు. అభిమానులు కూడా అదే కోరుకుంటున్న వేళ.. సిడ్నీలో మాత్రం ఈ దిగ్గజ ఆటగాడి రికార్డు ఏమంత ఘనంగా లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఆస్ట్రేలియాతో పోటీగా ఆడలేక వరుసగా రెండు ఓటములతో సిరీస్ కోల్పోయిన భారత జట్టు మూడో వన్డేలో విజయంపై కన్నేసింది. ఈ మ్యాచ్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు ఎంత ముఖ్యమో.. కోహ్లీకి అంతకంటే చాలా ముఖ్యం. ఎందుకంటే.. భారీ అంచనాలతో క్రీజులోకి వచ్చిన అతడు.. రెండు డక్స్‌తో అందర్నీ విస్తుపోయేలా చేశాడు. అందుకే.. చివరిదైన మూడో వన్డేలో కోహ్లీ తన మార్క్ ఇన్నింగ్స్ ఆడాలనే పట్టుదలతో ఉన్నాడు. కానీ, ఆ మైదానంలో అతడి రికార్డేమీ ఘనంగా లేదు. ఇప్పటివరకూ అక్కడ ఏడు మ్యాచుల్లో మాజీ కెప్టెన్ ఒకేఒక హాఫ్ సెంచరీ సాధించాడు. అది కూడా ఐదేళ్లక్రితం (89 నాటౌట్). ఈ మైదానంలో మొత్తంగా 24.33 సగటుతో 146 రన్స్ చేశాడంతే. ప్రస్తుతం అతడి ఫామ్ చూస్తుంటే.. మూడో వన్డేలో అతడికి పిచ్ నుంచే కాకుండా కంగారూ పేసర్ల నుంచి కఠిన పరీక్ష ఎదురవ్వనుంది.

**మునపటి కోహ్లీని తలపిస్తాడా?**

రెండేళ్ల క్రితం వన్డే వరల్డ్ కప్‌లో దంచేసిన విరాట్.. ఆపై టీ20 వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ, ఐపీఎల్‌లోనూ చెలరేగిపోయాడు. పొట్టి క్రికెట్, టెస్టులకు వీడ్కోలు పలికిన కోహ్లీ.. ప్రస్తుతం కొనసాగుతున్న ఫార్మాట్ వన్డే మాత్రమే. రెండేళ్లలో ప్రపంచ కప్ ఉన్నందున జట్టులో చోటు ఆశిస్తున్న విరాట్.. అందివచ్చిన అవకాశాన్ని మాత్రం చేజార్చుకుంటున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనతో వీరకొట్టుడుతో మునపటి కోహ్లీని తలపిస్తాడని భావించిన ఫ్యాన్స్‌ను ఉసూరుమనిపించాడీ వెటరన్. తొలి వన్డేలో 8 బంతులు ఎదుర్కొని కవర్స్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అడిలైడ్ వన్డేలోనూ నాలుగు బంతులాడినా.. ఎల్బీగా ఔటై నిరాశపరిచాడు. అనంతరం పెవిలియన్ వెళ్తూ.. మొహం చూపించలేక తన గ్లోవ్స్ తీసి ప్రేక్షకులకు చూపించాడు. 50 ఓవర్ల ఆటలో టన్నుల కొద్దీ పరుగులు.. అత్యధిక సెంచరీలతో రికార్డు బ్రేకర్‌గా నిలిచిన విరాట్ చివరిదైన సిడ్నీ వన్డేలో బ్యాట్ ఝులిపించాలని యావత్ క్రీడాలోకం కోరుకుంటోంది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.